## డ్రోన్ సిటీ అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

**మొదటి పేజి తరువాయి..**

పరిశీలించారు. 600 ఎకరాల్లో డ్రోన్ సిటీ నిర్మాణం చేపడుతుండగా, తొలి దశలో 120 ఎకరాల విస్తీర్ణంలో రహదారులు, డ్రైన్లు, కల్వర్టులు, విద్యుత్ సరఫరా తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం గుట్టపాడు సమీపంలో అభివృద్ధి చెందుతున్న నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (చీ×జణజ) ప్రాజెక్టు పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. 2,621 ఎకరాల విస్తీర్ణంలో మూడు సంవత్సరాల కాలపరిమితితో అమలవుతున్న ఈ ప్రాజెక్టులో రహదారులు, విద్యుత్, ఇతర మౌలిక వసతులతో పాటు కామన్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (జజుూ), సివేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ూూ) నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఏపి ఐ ఐ సి జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, ఓర్వకల్లు తహసీల్దార్ విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు

## ఎండల తీవ్రతకు పెరిగిన విద్యుత్ డిమాండ్

**మొదటి పేజి తరువాయి..**

భానుడి భగ.. భగలకు నగరవాసులు అల్లాడిపోతున్నారు. వర్షాకాలం లోనూ వేసవి తరహాలో పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో నగరవాసులు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. జూన్ 1 నుంచి జూలై 13 వరకు హైదరాబాద్ జిల్లాలో సాధారణంగా 175 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 100.1 మిల్లిమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. ఇది సాధారణం కంటే 43 శాతం తక్కువని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. రంగారెడ్డి జిల్లాలో సాధారణం కంటే 26 శాతం, మేడ్చల్- మల్కాజిగిరిలో 54 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా 28 తక్కువ వర్షపాతం ఈ సీజన్‌లో నమోదైంది. మరో వారం రోజులు భారీ వర్ష సూచనలు కన్పించడం లేదని బేగంపేట సీనియర్ వాతావరణశాఖ అధికారి జీఎన్ఆర్ఎస్ శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం సాధారణం కంటే 3-4 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నగరంలో నమోదవుతున్నాయి. మరో 2-3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉంది.

## తిరుమలలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**మొదటి పేజి తరువాయి..**

శుభ్రం చేశారు. స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచి, శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల తితిదే ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. ఏడాదిలో నాలుగుసార్లు ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా అష్టదళపాదపద్మారాధన సేవను తితిదే రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో తితిదే జేఈవో డాక్టర్ ఏ.శరత్, సీవీఎస్వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో లోకనాథం, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముంబయిలో పవన్ కళ్యాణ్‌ను పరామర్శించిన మంత్రి కందుల దుర్గేష్

**మొదటి పేజి తరువాయి..**

విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చాలా వేగంగా కోలుకుంటున్నారని, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో త్వరలోనే మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఆకాంక్షించారు. వైద్యుల సూచనల మేరకు ఆయనకు ప్రస్తుతం తగిన విశ్రాంతి అవసరమని, ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరినట్లు మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న సమయంలోనూ నిరంతరం ప్రజాసేవ గురించే తపించడం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పట్టుదలకు నిదర్శనమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ క్షేత్రస్థాయి బలోపేతానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన అందించిన దిశానిర్దేశం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, డిప్యూటీ సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లోనూ ఆయన పార్టీ నిర్మాణంపై చూపిస్తున్న అంకితభావాన్ని మంత్రి దుర్గేష్ కొనియాడారు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసిన వారిలో మంత్రి దుర్గేష్ తో పాటు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ (ఏపీఎంఎస్ఐడీసీ), చిల్లపల్లి శ్రీనివాస్ ఉన్నారు..

## ఓటర్ల జాబితా సవరణ సర్ గడువు పొడగింపు

**మొదటి పేజి తరువాయి..**

అధికారులను ఈసీ ఆదేశించింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుంచి జులై 24 వరకు బూత్ స్థాయి అధికారులు బీఎల్ఓలు ఇంటింటి సర్వే నిర్వహించనున్నారు. ఇదే గడువులో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ పక్రియను కూడా పూర్తి చేయనున్నారు. అనంతరం జులై 31న ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రచురించనున్నారు. ముసాయిదా జాబితా విడుదలైన తర్వాత జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. అందిన దరఖాస్తులు, అభ్యంతరాలను సెప్టెంబర్ 28లోగా పరిశీలించి పరిష్కరించాల్సి ఉంటుంది. అనంతరం అక్టోబర్ 3, 2026న రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం అధికారికంగా ప్రచురించనుంది. ఈ షెడ్యూల్ ప్రకారం ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపులు, చిరునామా సవరణలు వంటి పక్రియలు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

## వైసిపి నేత ముద్రగడ పద్మనాభం కన్నుమూత


**మొదటి పేజి తరువాయి..**

పరిస్థితి విషమించడంతో ముద్రగడ పద్మనాభరెడ్డి ప్రాణాలు కోల్పోయారు. ముద్రగడ స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి. 1953 జనవరి 22న ఆయన జన్మించారు. 1978లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. తన జీవిత కాలంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా, ఒకసారి ఎంపీగానూ ఆయన పని చేశారు. ముఖ్యంగా కాపు ఉద్యమ నేతగా ఆయనకు మంచి గుర్తింపు లభించింది. తండ్రి మరణానంతరం 1977లో ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 1978లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. జనతా పార్టీ తరఫున ప్రత్తిపాడు నుంచి విజయం సాధించారు. 1982లో తెదేపాలో చేరిన ముద్రగడ.. 1983, 1985, 1989 ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు. ఎన్టీఆర్ క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. అనంతరం ఆ పదవితో పాటు తెదేపాకు రాజీనామా చేశారు. ప్రజారక్షణ సమితి, తెలుగునాడు పార్టీలను ముద్రగడ పద్మనాభం స్థాపించారు. 1999లో కాకినాడ నుంచి ఎంపీగా గెలుపొందారు. కాపు ఉద్యమ నేతగా గుర్తింపు పొందిన ఆయన.. ఆ సామాజిక వర్గ రిజర్వేషన్ల కోసం దీక్ష చేశారు. 2016లో తునిలో కాపు ఐక్య గర్జన సభ నిర్వహించారు.

# డేటా డ్రివెన్ గవర్నెన్స్‌తో రియల్ టైమ్ రిజల్ట్స్

**మొదటి పేజి తరువాయి..**

పెట్టుబడి అవకాశాలు ఉన్నాయి. రేర్ ఎర్త్ మినరల్స్, సిలికా, గ్రానైట్ , బాక్సైట్ సహా విలువైన వనరులను వాల్యూ అడిషన్ చేసేలా ప్రణాళికలు రూపొందించాం. ఇన్నోవేషన్ ద్వారా మెరుగైన ఫలితాలను సాధించేందుకు అవకాశం ఉంది. టెక్నాలజీ, వనరులు, నాలెడ్జి మన దగ్గర ఉన్నాయి. దానిని అందిపుచ్చుకునే నాయకత్వం మనకు కావాలి. పాలసీలు తీసుకురావటం సులభమే అయినా వాటిని అమలు చేయటమే అత్యంత కీలకం. ఇక నుంచి నెల వారీ ఆర్థిక నివేదికల ద్వారా ముందుకు వెళ్లాలని నిర్ణయించాం. ప్రతీ నెలా ఒకసారి కార్యదర్శులు, హెచ్‌వోడీల సమావేశం ద్వారా ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించుకుందాం." అని ముఖ్యమంత్రి అన్నారు.



**అర్జీలు వేగంగా పరిష్కరించి ప్రజలకు స్వాంతన**

'గత పాలనలో కొన్ని ప్రభుత్వ శాఖల్లో పనితీరు మెరుగ్గా లేకపోవటంతో ప్రజల నుంచి పెద్దఎత్తున అర్జీలు వచ్చాయి. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టమ్ ద్వారా ఈ అర్జీలను వేగంగా పరిష్కరించి ప్రజలకు స్వాంతన కలిగించాలి. గత పాలకుల వల్ల రెవెన్యూ శాఖలో అధికంగా ఫిర్యాదులు వచ్చాయి. భూ వివాదాలకు సంబంధించిన అర్జీలను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాల్సి వచ్చింది. పీజీఆర్ఎస్‌లో జీరో పెండెన్సీ అనేది లక్ష్యం కావాలని అన్ని శాఖలకూ నిర్దేశిస్తున్నాను. శెట్టిపల్లి, వట్టిచెరుకూరు, కంగుంది, గుటుపల్లి లాంటి ప్రాంతాల్లో భూ సమస్యల్ని పరిష్కరించాం. రీసర్వే ప్రక్రియ ద్వారా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రతీ నెలా 9 తేదీన పంపిణీ చేస్తున్నాం. ఇంకా 72 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయాల్సి ఉంది. ప్రభుత్వ శాఖలు అర్జీల పరిష్కారం కోసం నిబంధనల్లో మార్పులు తీసుకురావడం, లేదంటే చట్టాలను సవరించే అంశంపై విశ్లేషణ చేయాలి. మెరుగ్గా పనిచేస్తే 15 శాతం వృద్ధి రేటును సాధించే అవకాశం ఉంది. పాలన సులభతరం చేసేందుకు, రెవెన్యూ వసూళ్లు పెంచుకునేలా కొన్ని ఏఐ టూల్స్ కూడా రూపొందించాం. ఈ ఏడాది వివిధ ప్రభుత్వ శాఖల్లో 24 శాతం మేర రెవెన్యూ వసూళ్లు పెరిగాయి. జీఎస్డీపీ వృద్ధిరేటు 2017తో పోలిస్తే గత ఏడాదిలో 20 శాతం మేర పెరిగింది. కీలకస్థానాల్లో పనిచేస్తున్న కొందరు వ్యక్తులు అభివృద్ధి నిరోధకులుగా పనిచేయటం సరికాదని హెచ్చరిస్తున్నానను.' అని ముఖ్యమంత్రి అన్నారు.


**నాలుగు గోడలు దాటి వెళ్లాలి**

ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలోనూ పర్యటించాలి. ప్రజల సమస్యలు, వాస్తవాలు తెలియాలంటే క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే. వినూత్న ఆలోచనలతోనే సుపరిపాలనను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లాలి. మూడో ఏడాదిలోకి అడుగు పెట్టినప్పటికీ విద్యుత్ ఛార్జీలను పెంచలేదు. ఐదేళ్ల పాటు విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని చెప్పిన మాటను నిలబెట్టుకున్నాం. తొలిసారి ట్రూ డౌన్‌ను కూడా అమలు చేస్తున్నాం. పట్టిసీమ నీటితో గోదావరి నుంచి కృష్ణా డెల్టా ఆయకట్టుకు నీరు అందించగలుగుతున్నాం. రాష్ట్రంలో చేపట్టిన జల సంరక్షణ కార్యక్రమాలు చక్కగా జరుగుతున్నాయి. ఎల్‌నినో కారణంగా తలెత్తిన తీవ్ర వర్షాభావ పరిస్థితులపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించాలి. ఒక మంచి అధికారి సమస్యలను పరిష్కారిస్తే...అద్భుతంగా పనిచేసే అధికారి అసలు సమస్యలనేవే తలెత్తకుండా చూస్తారనే కోణంలో అందరూ పనిచేయాలి. ముందుచూపుతో అంతా పనిచేస్తేనే మెరుగైన పాలనను, ఫలితాలను ప్రజలకు అందించగలం. 2027 మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ఆగస్టు 14 తేదీన అనకాపల్లికి పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను విడుదల చేస్తాం. సెప్టెంబరు 1వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను కూడా జాతికి అంకితం చేస్తాం. రాష్ట్రంలోని 36 ప్రాజెక్టులను కూడా ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం. ప్రతీ నెలా జరిగే మంత్లీ ఎకనామిక్ రిపోర్టుల ఆధారంగా ఎప్పటికప్పుడు సమీక్షించుకుని ముందుకు వెళ్దాం. రాష్ట్రాభివృద్ధిలో సహకరిస్తున్న అధికారులు, ఉద్యోగులందరికీ అభినందనలు తెలియచేస్తున్నానని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ సమావేశానికి మంత్రులు, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఆయా శాఖల కార్యదర్శులు, హెచ్ఓడీలు హాజరయ్యారు

# అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విమానాశ్రయాల నిర్మాణం

**మొదటి పేజి తరువాయి..**

స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రభుత్వసలహాదారు, ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీకె.రామకృష్ణారావు, స్పెషల్ సెక్రటరీకోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్, పౌరవిమానయాన శాఖ సెక్రటరీ మురళీధర్మోహోల్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ విపిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదని, రాజకీయాలు ఎన్నికల సమయానికే పరిమితం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశం అనంతరం సీఎం విలేకరులతో మాట్లాడారు. దేశాల అభివృద్ధిలో విమానాశ్రయాలుకీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణలోనూ విమానాశ్రయాల అభివృద్ధి ద్వారా యువతకు ఉద్యోగాల కల్పన, అభివృద్ధికి తాము పాటుపడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం



వివిధ అంశాల్లో తమకుసహకరిస్తుందని, ఎక్కడైనా సమస్యలుంటే కేంద్ర మంత్రులను కలిసి చర్చిస్తున్నామని తెలిపారు. ఏవైనా సమాచార లోపం ఉంటే దానిని పరస్పరం మార్చుకోవడం ద్వారా అధిగమిస్తున్నామని తెలిపారు. అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో కేంద్ర మంత్రులను కలిసేందుకు ఢిల్లీకి వస్తున్నామని, దానిపైనా రాజకీయంగా విమర్శలు చేయడం తగదని సీఎం హితవుపలికారు. విమానాశ్రయా లతోనే అనేక దేశాలు అభివృద్ధి చెందాయని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రాష్ట్రాలు పోటీపడుతున్నాయని తెలిపారు. దేశంలో ఎక్కడాలేనంతత్వరగా తెలంగాణ ప్రభుత్వం విమానశ్రయానికి అవసరమైన భూ సేకరణ చేసి ఇచ్చి చరిత్రసృష్టించిందని ఆయన అభినందించారు. ఇంత త్వరగా స్పందించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కేంద్ర మంత్రి చెప్పారు. భూ సేకరణ, ఇతర అంశాల్లో దేశంలోని ఇతర రాష్ట్రాలు తెలంగాణ మాదిరేస్పందించాలని కేంద్రం మంత్రి సూచించారు. వరంగల్ సంస్కృతికి అద్దం పట్టేలావిమానాశ్రయ డిజైన్ ఉంటుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఓ ప్రశ్నకుసమాధానమిచ్చారు.

# బోటు ప్రమాదం జరిగిన వెంటనే స్పందించని సర్కార్

- **ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది**
- **మత్స్యకార కుటుంబాలకు జగన్ పరామర్శ**
- **సర్కార్ తీరుపై మండిపడ్డ వైసిపి అధినేత**

**విశాఖపట్నం,జూలై 14 :** విశాఖలో బోటు ప్రమాదం జరిగిన వెంటనే చంద్రబాబు సర్కార్ ఎందుకు స్పందించలేదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. విశాఖలోని జబ్బర్‌తోటలో మత్స్యకార కుటుంబాలను ఆయన మంగళవారం పరామర్శించారు. బోటు ప్రమాదంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైఎస్ జగన్‌కు తమ కష్టాన్ని మత్స్యకారులు చెప్పుకున్నారు.. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. ఈ నెల 1న ఏడుగురు మత్స్యకారులు వేటకు వెళ్లారు. కేవలం పది మైళ్ల దూరంలోనే ఘటన జరిగింది. జులైన 4న చిన్నా ఫోన్‌చేసి ఇంటికొస్తున్నామని చెప్పాడు. దురదృష్ణవశాత్తు ఫోన్ చేసిన కాసేపటికే బోటు ప్రమాదం జరిగింది. ఫిషరీస్ అధికారులు కూడా స్పందించలేదని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బోటు ప్రమాదం జరిగిందని అధికారులకు మెసేజ్ చేశారు. రాత్రి 10:30కి కలెక్టర్, మెరైన్ సీఐకి మెసేజ్ పెట్టారు. వెంటనే స్పందిస్తే గంటల్లోనే మత్స్యకారులు దొరికేవారు. వెంటనే కోస్ట్‌గార్డ్ వచ్చి ఉంటే ఐదుగురైనా బతికేవారు. ఈనెల 5న చైనా బోటు సిబ్బంది చిన్నాను కాపాడారు. తప్పుడు జరిగింది కాబట్టే త్రీమెన్ కమిటీ వేశారు. త్రీమెన్ కమిటీ నివేదిక అంతా తప్పుల తడక. చంద్రబాబు ప్రభుత్వానికి మానవత్వం ఉందా? అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఘటన జరిగిన వెంటనే ఒక్క అధికారి రాలేదు. ఉత్తరాంధ్ర మంత్రులు ఒక్కరు కూడా రాలేదు. బాధితులను ఫిషరీష్ మంత్రి కూడా పరామర్శించలేదు. బాధితుల వద్దకు మంత్రులను పంపాలని సీఎంకు తెలియదా?. రాత్రికి రాత్రే స్పందిస్తే మత్స్యకారులు బతికేవారు. ఎక్స్ గ్రేషియా కింద అరకొర సాయం చేశారు. బాధితులకు రూ.కోటి చొప్పన ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ఏడుగురు



మత్స్యకారులకు కుటుంబాలకు పరిహారం అందాలన్నారు. 5 లక్షలు ముష్టి వేస్తున్నావా.. ప్రతి కుటుంబానికి కోటి రూపాయలు, కొత్త ఇల్లు మన ప్రభుత్వం వచ్చాక నెలలోపే ఆదుకుంటాం. గతంలో మా ప్రభుత్వంలో మత్స్యకారులకు భరోసా ఉండేది. 2018 పాదయాత్రలో మత్స్యకారులకు ఇచ్చిన మాట నెరవేర్చాం. పాక్‌లో చిక్కుకున్న మత్స్యకారులను సేఫ్‌గా తీసుకొచ్చాం అని వైఎస్ జగన్ గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ హయాంలో మత్స్యకారుల కోసం 10 ఫిషింగ్ హార్బర్‌లకు శ్రీకారం చుట్టాం. మరో 6 ఫిష్ ల్యాండ్‌పనులు కూడా చేపట్టాం. ఈ రోజు ఫిషింగ్ హార్బర్‌లను స్కామ్‌లతో అమ్మేస్తున్నారు. ఏపీలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు. ప్రభుత్వ స్కూల్ పిల్లలకు బుక్స్, యూనిఫాంలు లేవు. రాష్ట్రంలో రైతు రో÷-డడెక్కే పరిస్థితి ఉంది. ప్రజలతో బాబు చెలగాటమాడుతున్నారు' అంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వియత్నాం నుంచి ముగ్గురి డెడ్ బాడీల రాక

- **శంషాబాద్‌లో ప్రత్యే అంబులెన్స్‌ల ద్వారా తరలింపు**
- **ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**అమరావతి,జూలై14 :** వియత్నాంలో జరిగిన పడవ ప్రమాదంలో మృతిచెందిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురి మృతదేహాలు మంగళవారం ఉదయం 7:30 గంటలకు హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం కార్గో టెర్మినల్‌కు చేరుకున్నాయి. మృతుల్లో కడప జిల్లాకు చెందిన శ్రీధర్, మచిలీపట్నానికి చెందిన జయశ్రీ, హిందూపురానికి చెందిన రవితేజ ఉన్నారు. మృతదేహాలను భారత్‌కు తీసుకురావడానికి అవసరమైన అన్ని చట్టపరమైన పక్రియలను ముంబైలో పూర్తి చేసిన తర్వాత కుటుంబసభ్యులకు అధికారులు నేరుగా అప్పగించారు. అనంతరం శంషాబాద్ విమానాశ్రయం నుంచి వారి స్వస్థలాలకు తరలించే ఏర్పాట్లు చేశారు. ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుని మృతుల కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ.. కుటుంబసభ్యులకు, సన్నిహితులకు ధైర్యం చెప్పారు. మృతదేహాలను వారి స్వస్థలాలకు పంపించే పక్రియను స్వయంగా పర్యవేక్షించారు. హైదరాబాద్ నుంచి కడప, మచిలీపట్నం, హిందూపురం ప్రాంతాలకు మృతదేహాలను తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత అంబులెన్స్ సదుపాయం కల్పించింది. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

బుధవారం,
జూలై 15 2026
న్యూస్ నేడు
newsnedu.com

## లింగపాలెంలో మద్యం షాపులు తనిఖీ చేసిన చింతలపూడి ఎక్సైజ్ శాఖ అధికారులు

- పలు మద్యం దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు
- సురక్ష యాప్ ద్వారా మద్యం అమ్మకాలు జరపాలని సిభందికి సూచనలు





**ఏలూరుజిల్లా ప్రతినిధి,న్యూస్ నేడు:** డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ లాఎక్సైజ్, ఏలూరు బి.శ్రీలత అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ (ఎన్ఫోర్స్మెంట్), ఏలూరు కె.వి.ఎన్. ప్రభు కుమార్ మరియు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, ఏలూరు జిల్లా ఏ.ఆవులయ్య ఆదేశాల ప్రకారం చింతలపూడి ఎక్సైజ్ సి.ఐ.పి.అశోక్ ఆదేశాలతో.ఎక్సైజ్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది లింగపాలెం మండలం వెస్ట్ యడవల్లి గ్రామంలో ఎక్సైజ్ నేరల అదుపు కొరకు దాడులు నిర్వహించరు.నాయుడు సీత అను మహిళ వద్ద (01) లీటర్ నాటు సారాయి పట్టుబడగా ఆ మహిళ పై కేసు నమోదు చేసి కోర్టు ఆదేశాల పై రిమాండ్ కుతరలించారు. అలాగే లింగపాలెం మండలంలో గల పలు మద్యం దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సురక్ష యాప్ ద్వారా మద్యం అమ్మకాలు జరపాలని సిభంది కి తగు సూచనలు జారీ చేశారు. చింతలపూడి మండలం కంచన గూడెం గ్రామానికి చెందిన పాత నాటు సారాయి ముద్దాయి బోయన సిద్దు అను వ్యక్తిని చింతలపూడి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారి వద్ద హాజరు పరచగా 129 బిఎన్ఎస్ఎస్ చట్ట ప్రకారం బైండ్ ఓవర్ బాండ్ విధించారు.ఈ కార్యక్రమాలలో చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ. అబ్దుల్ ఖలీల్ మరియు సిబ్బంది పాల్గొన్నరు.

## (సర్ )-2026 గడువును పెంచుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల

- జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి
- ఈ నెల 24వ తేదీ వరకు బిఎల్ఓ ల ద్వారా ఇంటింటికీ సందర్శిన
- పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలు



**ఏలూరుజిల్లా ప్రతినిధి,న్యూస్ నేడు:** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్ )-2026 గడువును పెంచుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసారని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. ఈ నెల 24వ తేదీ వరకు దీూాల ద్వారా ఇంటింటికీ సందర్శిస్తారని, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలు సమర్పిస్తారన్నారు. ఈనెల 31 వతేదీన ఓటర్ల జాబితా ముసాయిదా ప్రచురించడం జరుగుతుందని, ఈనెల 31వ తేదీ నుండి ఆగష్టు, 30వ తేదీ వరకు క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాలను స్వీకరిస్తారని, సెప్టెంబర్ 28 వతేదీలోగా నోటీసులు జారీ, అభ్యంతరాలను పరిష్కరిస్తారని, తుది జాబితా అక్టోబర్, 3వ తేదీన ప్రచురించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రతి బూత్ లెవెల్ అధికారి, తమ పోలింగ్ కేంద్రం పరిధిలో ప్రతి ఇంటిని సందర్శించి గణన ఫారంను ఓటర్లకు అందచేయ్యుట, డిజిటైజేషన్ మొదలైన కార్యక్రమాలు ఈనెల 24వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. జిల్లాలోని సమస్త ఓటర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు ప్రజలు ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసేందుకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు.

## అధిక సంఖ్యలో శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

వివిధ సేవల రూపేణా రూ.2,06,534/- లు ఆదాయం


**నిత్యాన్నదాన సత్రము నందు అన్నప్రసాద వితరణ**



**ఏలూరు జిల్లా ప్రతినిధి,న్యూస్ నేడు:** మంగళవారం కావున జంగారెడ్డిగూడెం మండలం, గురవాయిగూడెం గ్రామము నందు తెల్ల మద్ది చెట్టు క్రింద స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దర్శనార్ధము ఈ రోజు మంగళవారం సందర్భముగా చుట్టు ప్రక్కల గ్రామముల నుండియే గాక సుదూర ప్రాంతముల నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీ స్వామి వారి ఆలయము చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కుబడులు తీర్చుకుని, శ్రీ స్వామి వారికి అత్యంత ప్రీతీకరమైన తమలపాకులు (నాగవల్లీ దళములు)తో అష్టోత్తరం పూజలను, అన్నప్రాసనలు, వాహనం పూజలను ఆలయ అర్చకులచే నిర్వహించుకునినారు. ఈ కార్యక్రమములో ఆలయ ధర్మకర్తలు ఓబిలినేని సూర్యభవాని,చింతపల్లి రత్న సురేష్,ధూళిపాళ్ల సూర్యచంద్ర వెంకట ప్రభాకరరావు, ధూనబోయిన నారాయణ మూర్తి,వల్లూరి సునీత, తిరుమల శెట్టి నాగ వరలక్ష్మి అనీలా,ఆరుగొల్లు సావిత్రి పాల్గొనినారు. ఈ రోజు మద్యాహ్నం గం.3-00 ని.ల వరకూ శ్రీ స్వామి వారి దేవస్థానమునకు వివిధ సేవల రూపేణా రూ.2,06,534/- లు ఆదాయము వచ్చినది. ఈ రోజు శ్రీ స్వామి వారి దర్శనార్థం మద్యాహ్నం గం.3-00 వరకూ విచ్చేసిన సుమారు 2243 భక్తులకు శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన సత్రము నందు అన్నప్రసాద వితరణ జరుపబడినదని ఆలయ ధర్మకర్తల మండలి అద్యక్షులు రాజాన సత్యనారాయణ మరియు ఆలయ అసిస్టెంట్ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి.చందన తెలిపారు.

# (విఎస్ఎస్) అభివృద్ధికి అటవి శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి

- సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య
- జిల్లా అటవి శాఖ అధికారికి విజ్ఞప్తి



**ఏలూరుజిల్లా ప్రతినిధి,న్యూస్ నేడు:** ఏలూరు జిల్లాలో చింతలపూడి మండలంలో ఉన్న వన సంరక్షణ సమితుల (వి ఎస్ ఎస్) అభివృద్ధికి అటవి శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, బి కే యం యు ఏలూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కంచర్ల గురవయ్య బండి వెంకటేశ్వరరావు ఏలూరు జిల్లా అటవి శాఖ అధికారికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మధ్యాహ్నం ఏలూరు డి.ఎఫ్.ఓ ని సిపిఐ బికేఎంయు నాయకులు కలిసి విఎస్ఎస్ ల సమస్యలను, వి ఎస్ ఎస్ లలో సభ్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. చింతలపూడి మండలం పాత చింతలపూడిలో విఎస్ఎస్ అభివృద్ధికి నేరేడు సీతాఫల మొక్కలతోపాటు ఎదురు పెంపకానికి అవకాశం కల్పించాలని వారు డి ఎఫ్ ఓ ని కోరారు. కొమ్ముగూడెం వి ఎస్ ఎస్ లో మరి కొంతమంది కొత్త సభ్యులను చేర్పించుకొని విఎస్ఎస్ అన్ని అభివృద్ధి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కమలాపురం వి ఎస్ ఎస్ కు దగ్గర్లో ఉన్న గ్రామాల్లోని పేదలను ఆ వి ఎస్ ఎస్ లో కలిపి వి ఎస్ ఎస్ కు మరికొంత అడవి బంజరును కేటాయించి పేద ప్రజలను ఆదుకోవాలని వారు డిఎఫ్ఓ ను కోరారు. రేచర్ల వి ఎస్ ఎస్ కు సంబంధించి జామాయిల్ కటింగ్ అయ్యి సంవత్సరం అయిన ఇంతవరకు విఎస్ఎస్ సభ్యులకు కట్టింగ్ అయిన జామ్ ఆయిల్ డబ్బులు పడలేదని, వాటిని చెల్లించేందుకు డి ఎఫ్ ఓ తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో అనేక వి ఎస్ ఎస్ లు అభివృద్ధికి నోసుకోక, పూర్తిస్థాయి సభ్యులు లేక, వి ఎస్ ఎస్ కమిటీలు సక్రమంగా పనిచేయక, అటవీ శాఖ నుండి విఎస్ఎస్ ల కు సరైన ప్రోత్సాహం లేక కుంటుపడ్డాయని వారు డిఎఫ్ఓకి తెలిపారు. డీఎఫ్ఓ మాట్లాడుతూ ఆగస్టు చివరకల్లా కటింగ్ అయిన విఎస్ఎస్ ల తాలూకు డబ్బులు అందేలా చర్యలు తీసుకుంటానని, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ డైరెక్షన్ ప్రకారం కొత్త వి ఎస్ ఎస్ లు ఏర్పాటుకు, ఉన్న విఎస్ఎస్ ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. డి ఎఫ్ ఓ ని కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం చింతలపూడి మండలం కార్యదర్శి ఇస్తరాకుల వెంకటేశ్వరరావు, బొక్క లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ

**ఏపీ జేఏసీ అమరావతి ఏలూరు జిల్లా చైర్మన్ కె.రమేష్ కుమార్ హర్షం**



**ఏలూరుజిల్లా ప్రతినిధి,న్యూస్ నేడు:** స్థానిక రెవిన్యూ భవనము ఏలూరు నందు సోమవారం సమావేశము నిర్వహించడమైనది.ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపడం పట్ల ఏపీ జేఏసీ అమరావతి ఏలూరు జిల్లా చైర్మన్ కె. రమేష్ కుమార్ హర్షం వ్యక్తం చేసారు. ఇటీవల ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర నాయకత్వంతో ప్రభుత్వం రెండు రోజుల పాటు జరిపిన చర్చలు ఉద్యోగుల్లో ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచాయని పేర్కొన్నారు.గత రెండు సంవత్సరాలుగా ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని ఏపీ జేఏసీ అమరావతి నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఉద్యోగులను ఉద్యమానికి సన్నద్ధం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు నిర్వహిస్తున్న సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించి జూలై 10, 11 తేదీల్లో మంత్రుల కమిటీతో సమావేశాలు నిర్వహించడం స్వాగతించదగ్గ పరిణామమని పేర్కొన్నారు.ఈ చర్చల్లో పీఆర్సీ కమిషన్ నియామకం, ఐఆర్ ప్రకటన, డీఏల విడుదల, పెన్షనర్లకు అదనపు ప్రయోజనాలు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల పెంపు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, సీపీఎస్ ఉద్యోగులకు ఓపీఎస్ అమలు, జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు, మహిళా ఉద్యోగులకు రెండేళ్ల చైల్డ్ కేర్ లీవ్, ఆర్టీసీ బలోపేతం, గ్రామ--వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ మరియు స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు తదితర 21 ప్రధాన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.రానున్న ఉద్యోగ సంఘాల సమావేశంలో ఈ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందనే నమ్మకం ఉద్యోగుల్లో ఉందని పేర్కొన్నారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావడంతో పాటు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాన్ని కూడా త్వరలో నిర్వహించాలని నిర్ణయించడం శుభపరిణామమన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా జనరల్ సెక్రెటరి బి. రాంబాబు, మహిళా విభాగము చైర్ పర్సన్ శ్రీమతి గీతిక, వైస్ చైర్మన్ బి. సత్యనారాయణ, నాగేశ్వర రావు, పెన్షన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం. మహాలక్ష్మి , డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎ. శ్రీనివాస రావు, గ్రామా వార్డ్ సచివాలయ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు కమల్, ప్రభాకర రావు వివిధ సంఘముల నాయకులూ పాల్గొన్నారు

# రైతు పంట బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే భరించాలి

## - సీఐటీయూ డిమాండ్

- పంట బీమా నమోదు గడువును వెంటనే పొడిగించాలని విజ్ఞప్తి
- తహసీల్దార్ లక్ష్మీరాజ్‌కు సీఐటీయూ మండల కార్యదర్శి సి. నాగరాజు వినతిపత్రం
- అనావృష్టితో తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న రైతులకు ఉచిత పంట బీమా కల్పించాలని డిమాండ్



**హోళగుంద న్యూస్ నేడు:** ఎల్‌నినో ప్రభావం, కేంద్ర--రాష్ట్ర స్థాయిలో నెలకొన్న అనావృష్టి పరిస్థితుల కారణంగా తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్న రైతులను ఆదుకునేందుకు పంట బీమా ప్రీమియాన్ని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి సి. నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు హొళగుంద తహసీల్దార్ లక్ష్మీరాజ్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సి. నాగరాజు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారని తెలిపారు. ఇప్పటికే సాగు ఖర్చులు, విత్తనాలు, ఎరువులు, కూలీల వ్యయాలతో రైతులు అప్పుల పాలవుతున్నారని, ఇలాంటి సమయంలో పంట బీమా ప్రీమియం పేరుతో మరో ఆర్థిక భారం మోపడం సరికాదన్నారు.రైతుల నుంచి ఒక్క రూపాయి కూడా వసూలు చేయకుండా ఉచిత పంట బీమా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా వేరుశెనగ, పత్తి తదితర పంటలకు రైతులు సుమారు రూ.2,000 వరకు ప్రీమియం చెల్లించాల్సి వస్తోందని, ఇది చిన్న, సన్నకారు రైతులకు భారంగా మారిందన్నారు.అలాగే బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన రైతులపై డ్రాప్ ఇన్సూరెన్స్ పేరుతో విధిస్తున్న బీమా భారం కూడా ప్రభుత్వమే భరించాలని కోరారు. రుణగ్రహీత రైతులు అదనపు బీమా చెల్లింపులతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ, పంట నష్టం సంభవించినప్పుడు వారికి సరైన నష్టపరిహారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ప్రభుత్వమే పంట బీమా ప్రీమియాన్ని భరించేదని గుర్తు చేసిన నాగరాజు, ప్రస్తుతం కరువు పరిస్థితుల్లో రైతులను ఆదుకునే దిశగా మళ్లీ అదే విధానాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఉచిత పంట బీమా అత్యవసరమని పేర్కొన్నారు.పంట బీమా నమోదు గడువు ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో, ఇంకా అనేక మంది రైతులు నమోదు చేసుకోలేకపోయారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లోపం, సాంకేతిక సమస్యలు, వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున ప్రభుత్వం వెంటనే పంట బీమా నమోదు గడువును మరోసారి పొడిగించాలని విజ్ఞప్తి చేశారు.రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పంట బీమా ప్రీమియాన్ని పూర్తిగా భరించడంతో పాటు గడువును కూడా పొడిగించి రైతులకు న్యాయం చేయాలని సీఐటీయూ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో మణికంఠ, దుర్గప్ప తదితరులు పాల్గొని రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతన ప్రిన్సిపల్‌గా వి.శ్రీనివాసరావు బాధ్యతలు

**ఆహ్వానించి అభినందనలు తెలియజేసిన తోటి సిబంది**





**ఏలూరుజిల్లా ప్రతినిధి,న్యూస్ నేడు:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బదిలీపై వచ్చిన డాక్టర్ :వి శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో పూర్వపు ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మదనపల్లెకు బదిలీ కాగా వారి స్థానంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల రావులపాలెం నుండి డాక్టర్ వి శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ గా నియమితులయ్యారు.ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల అధ్యాపకులు నూతన ప్రిన్సిపల్ ని సాదరంగా ఆహ్వానించి అభినందనలు తెలియజేశారు.

## అమావాస్య సందర్భంగా పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు



**ఆలూరు న్యూస్ నేడు:** ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం చిప్పగిరి గ్రామంలో అమావాస్య సందర్భంగా ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి శ్రీ భోగలింగేశ్వర స్వామి, శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ గోవిందప్ప స్వామి దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలతో ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడుతూ, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఆయురారోగ్యాలు నెలకొనాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, బీవీఆర్ అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# ఐఏఎఫ్‌లో ఎయిర్‌మెన్, అగ్నివీర్ వాయు పోస్టుల భర్తీ

- ఆసక్తి గల యువత దరఖాస్తు చేసుకోండి
- కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు కలెక్టరేట్ , న్యూస్ నేడు :** దేశ సేవ చేయాలనే బలమైన సంకల్పం ఉన్న నిరుద్యోగ యువతకు భారత వైమానిక దళం (IAF) లో చేరేందుకు ఒక సువర్ణావకాశం లభించిందని కర్నూలు జిల్లా కలెక్టర్ తెలిపారు. సికింద్రాబాద్, బోయిన్‌పల్లిలోని 12వ ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్ రిక్రూటింగ్ అధికారి గ్రూప్ కెప్టెన్ జి. శ్రీనివాస ప్రసాద్ నుంచి అందిన అధికారిక ఉత్తర్వుల ప్రకారం, వైమానిక దళంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వెల్లడించారు. ఈ ప్రత్యేక రిక్రూట్‌మెంట్ ద్వారా వైమానిక దళంలో శాశ్వత క్యాడర్ కింద ఎయిర్‌మెన్ - మెడికల్ అసిస్టెంట్ పోస్టులను మరియు అగ్నిపథ్ పథకం కింద అగ్నివీర్ వాయు (గూస్త్రఅఆజవవతీఝుఎబ - జశీఎఝ్ఖుత్) పోస్టులను భర్తీ చేయనున్నారని తెలియజేశారు. అగ్నిపథ్ నిబంధనల ప్రకారం అగ్నివీర్ వాయుగా ఎంపికైన అభ్యర్థులు 4 సంవత్సరాల పాటు సేవలు అందించవలసి ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం వారి ప్రతిభ మరియు శారీరక సామర్థ్యం ఆధారంగా గరిష్టంగా 25 శాతం మంది అభ్యర్థులను శాశ్వత క్యాడర్‌లోకి నియమించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేయదలిచిన అర్హులైన అభ్యర్థులు కేవలం అధికారిక వెబ్‌పోర్టల్ https://iafrecruitment.edcil.co.in ద్వారా మాత్రమే తమ పేర్లను ఆన్‌లైన్ లో నమోదు చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టీకరించారు. ఈ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ 06 జూలై, 2026 రోజున ఉదయం 11:00 గంటలకు ప్రారంభమవుతుందని, దరఖాస్తులను సమర్పించడానికి 26 జూలై, 2026 రాత్రి 11:00 గంటల వరకు ఆఖరి గడువుగా నిర్ణయించారని పేర్కొన్నారు. చిరునామా: 12 ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్, భారత వైమానిక దళం, బోయిన్‌పల్లి, సికింద్రాబాద్ - 500011. ఫోన్ నంబర్లు: 044-27758212, మొబైల్: 8449969279 ఈమెయిల్: defender-rollers@gov.in

# రైతులకు భారంగా బీమా ప్రీమియం...

### పంటల బీమా ప్రభుత్వమే చెల్లించాలి... సిపిఎం




న్యూస్ నేడు, పత్తికొండ : వర్ష బావ పరిస్థితులు, గత కొన్ని ఏళ్లు గా వ్యవసాయానికి తీవ్ర ఆటంకాలు ఏర్పడుతూ, ప్రకృతి విపత్తుతో తీవ్రంగా నష్టపోతున్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఉచితంగా పంటల బీమా చెల్లించాలని సిపిఎం జిల్లా నాయకులు బి. వీర శేఖర్ డిమాండ్ చేశారు.మంగళవారం నాడు మండల కేంద్రం దేవనకొండ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆంధ్ర గ్రామీణ బ్యాంక్ ముందు మరియు స్థానిక వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వీరశేఖర్ మాట్లాడుతూ, వ్యవసాయం భారం అవుతున్న నేటి పరిస్థితుల్లో రైతుల సహనానికి పరీక్ష పెట్టినట్లు ప్రభుత్వాలు రైతులపై విరివిగా భారాలేస్తూ రైతును కృంగ దీస్తున్నాయని వాటికి ఉదాహరణ భారీగా పంటల బీమా ప్రీమియం చెల్లించాలని కోరడమేనని పేర్కొన్నారు అసలే అప్పుల బాధతో ప్రకృతి సహకరించక పాలకుల విధానాల వలన నష్టపోతున్న రైతుకు ప్రభుత్వాలు పంటల బీమా ప్రీమియం పేరుతో వారిని తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్నారని పేర్కొన్నారు ఎరువులు ,విత్తనాలు, పురుగుమందుల ధరలు పెరగడం ఈ సంవత్సరం వ్యవసాయానికి మరింత భారంగా మారిందని గత సంవత్సరం గిట్టుబాటు ధర లేకపోవడం వర్షాభావ పరిస్థితులు అతివృష్టి పరిస్థితి రైతాంగాన్ని తీవ్రంగా దెబ్బతీసేయని ఇప్పుడు రైతులే ప్రీమియం చెల్లించాలంటే భారీగా పెంచిన ప్రీమియం ధరలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారని వారు పేర్కొన్నారు ప్రభుత్వమే రైతులకు ఉచితంగా ప్రీమియం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాండురంగడు మహేంద్ర వివిధ గ్రామాల రైతులు ఆంజనేయులు నరసన్న మాదన్న నాగరాజు రామాంజనేయులు బడేసా రామయ్య శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# హోళగుందలో ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీ ఎన్నిక

**హోళగుంద న్యూస్ నేడు:** విద్యార్థుల సమస్యల పరిష్కారం ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, మాజీ నాయకుడు నాగరాజు పేర్కొన్నారు. హోలుగుంద మండలంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ మండల జనరల్ బాడీ సమావేశంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యా, వసతి, ఉపాధి సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే ఉద్యమాలు చేపట్టేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.సమావేశంలో 16 మంది సభ్యులతో కూడిన నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడిగా మల్లయ్య, మండల కార్యదర్శిగా ఉచ్చిరప్ప, మండల ఉపాధ్యక్షులుగా ప్రకాష్, ఆనంద్, యశ్వంత్, మండల సహాయ కార్యదర్శులుగా గాదలింగప్ప, అనిల్ కుమార్ ఎన్నికయ్యారు. అలాగే కమిటీ సభ్యులుగా మరో 11 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాయకులు వెల్లడించారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపు మేరకు మండలంలోని విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యల పరిష్కారం, ఆదోని ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. స్థానిక విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యార్థులను ఐక్యం చేసి పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, నరసింహ, సంజయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# కౌతాళం నుండి మెలిగనూరు వరకు భారీ జన సంద్రోహం మధ్య తిక్కా రెడ్డి పర్యటన



**కౌతాళం న్యూస్ నేడు:** మేలిగనూరు గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీ పాలకుర్తి తిక్కా రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన తిక్కా రెడ్డికి అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వేద పండితులు ఆశీర్వచనం అందించారు.శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనానంతరం పాల్తూరు తాతగా భక్తులచే పిలవబడే శ్రీ శ్రీ శ్రీ చెన్న వీర శివాచార్యుల స్వామివారిని తిక్కా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలమాల వేసి, శాలువాతో సత్కరించి నమస్కరించారు.శ్రీ చెన్న వీర శివాచార్యుల స్వామివారు తిక్కా రెడ్డి ఆశీర్వదిస్తూ, ప్రజాసేవలో నిమగ్నమై ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉరుకుంద ఈరన్న మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్లు చెన్న బసప్ప మరియు బాపూరం శివ మోహన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు సతీష్ చౌదరి రమేష్ గౌడ్, ఉరుకుంద కొట్రేష్ గౌడ్ కాశీ విశ్వనాథ్ కుంటనహాళ్ దొడ్డన్న గౌడ్ కొరుగోడప్ప, రవి ,కోసిగి భరద్వాజ్ ,శెట్టి దుబ్బిరెడ్డి కొండగైని వీరారెడ్డి సాత్నూర్ వడ్డే మంజునాథ్ ఉల్లిగయ్య ఎరిగేరి శేఖర్ కౌతాళం మండలం సెక్రెటరీ నాగిరెడ్డి సులేకేరి హనుమంత రెడ్డి శివరాం రెడ్డి చిన్న హనుమంతు కావలి వీరప్ప శివప్ప గౌడ్ కుంభలూరు సర్పంచ్ వీరేష్ ముఖ్యమైన నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులూ... నిరంతర విద్యార్థులే. ..

- డీఈఓ సుధాకర్



**కర్నూలు ఎడ్యుకేషన్ , న్యూస్ నేడు :** ఉపాధ్యాయులు ప్రతిక్షణం తమని అప్డేట్ చేసుకుంటూ ఆధునిక కాలానికి తగిన విధంగా విద్యాబోధనలో మార్పులు చేసుకుని విద్యార్థులు ఆల్రౌండర్స్ గా ఎదిగేలాగా కృషి చేయాలని జిల్లా విద్యాధికారి ఎల్ సుధాకర్ ఉపాధ్యాయులతో అన్నారు. నన్నూరు టోల్గేట్ వద్ద ఉన్న శ్రీ రాఘవేంద్ర బి.ఈడి కళాశాలలో ప్రారంభమైన రెండు రోజుల ఉపాధ్యాయుల అభివృద్ధి శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని జాతీయ విద్యా విధానం 2020 అనుగుణంగా మరియు 21వ శతాబ్దపు నైపుణ్యాలను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు వారిని మెరుగుపరుచుకోవాలని అన్నారు. ఈ సంవత్సరము మారిన 6, 7, 8 తరగతుల పాఠ్యపుస్తకాలు అందులోని అంశాలను క్షుణ్ణంగా తెలుసుకొని విద్యార్థులకు బోధించే విషయంలో తగిన మెళకువలు నేర్చుకోవాలని తెలిపారు. అలాగే పదవ తరగతి విద్యార్థులకు ఈ సంవత్సరం జూలై 13 నుండి నవంబర్ 13 వరకు మిషన్ మార్చ్ పేరిట అందిస్తున్న స్టడీ మెటీరియల్ మరియు స్లిప్ టెస్ట్ లను సబ్జెక్టుల వారిగా నిర్వహించి విద్యార్థుల్లో మెరుగైన ఫలితాలకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఈ బి సెక్రటరీ శ్రీ నాగరాజు, ఏఎంవో రఫీ, రిసోర్స్ పర్సన్స్ వినోద్ కుమార్, రాజశేఖర్ అప్ప మరియు కర్నూలు ఆదోని పత్తికొండ డివిజన్లకు సంబంధించిన హెడ్మాస్టర్లు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గడువు పెంపు.. మిగిలిన వారు ఎన్యూమరేషన్ చేసుకోవాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూలు, న్యూస్ నేడు :** మంగళవారం భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ప్రక్రియ గడువును ఈ నెల 24వ తేదీ వరకు పొడిగించిన నేపథ్యంలో, ఇంకా ఎన్యూమరేషన్ పూర్తి చేయని అర్హులైన ఓటర్లందరూ వెంటనే తమ బీఎల్‌వోను సంప్రదించి ప్రక్రియను పూర్తిచేసుకోవాలని ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. మంగళవారం ఆయన పాత బస్టాండ్, కొత్తపేట ప్రాంతాలకు చెందిన 173, 174, 175వ పోలింగ్ కేంద్రాల పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. గడువు పొడిగించబడిన అవకాశాన్ని ప్రతి అర్హ ఓటరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇంకా ఎన్యూమరేషన్ పూర్తి చేయని వారు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయకుండా సంబంధిత బీఎల్‌వోను సంప్రదించి అవసరమైన వివరాలను సమర్పించాలని సూచించారు. ఓటరు జాబితాలో పేరు కొనసాగాలంటే ఎన్యూమరేషన్ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తిచేయాలని, అర్హులెవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. బిఎల్వో వివరాలు తెలియకపోతే కేంద్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో ఈపిక్ నెంబర్ నమోదు చేస్తే, సంబంధింత బిఎల్వో పేరు, ఫోన్ నెంబర్ ఉంటుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏఈఆర్వో, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ ఏఈఆర్వో ప్రవీణ్ కుమార్ రెడ్డి, సూపర్వైజర్ సుహైల్, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మబద్ధమైన ప్రవర్తన తోనే సమాజంలో నిజమైన శాంతి, సామరస్యం

- డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.
- నందికొట్కూరు నందు ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**నందికొట్కూరు, న్యూస్ నేడు:** ధర్మమే మానవులను స్థిర మతులుగా, హిత మతులుగా, మహిత మతులుగా తీర్చిదిద్దుతుందని, అటువంటి ధర్మాన్ని మన ఋషులు మనకు ఎనలేని సంపదగా అందించారని, ఈనాటి సమాజం జ్ఞానులైన పెద్దల నుండి ధర్మ మార్గాన్ని అలవరచుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, మారుతీనగర్ లోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంనందు నాలుగు రోజుల కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. మొదటిరోజు ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చిన్నావుల వేంకట రాజారెడ్డి శ్రీమద్రామాయణం -- ఆదర్శజీవనం అన్న అంశంపై సుదీర్ఘంగా ప్రవచించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు ఇటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడంపట్ల శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ కౌన్సిలర్ జి.భాస్కర రెడ్డి, సాయిరాం విద్యాసంస్థల అధినేత పల్లా సుధాకర్ రెడ్డి, హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జూలకంటి రవితేజశర్మ, సాయిరాం కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, తి.తి.దే. ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకరరెడ్డి, ఎల్. రామలక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలో విద్యార్థుల ప్రతిభ

### క్రీడాకారులను అభినందించిన ఉపాధ్యాయులు



**మంత్రాలయం , న్యూస్ నేడు :** రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటీ మెడళ్ళ వర్షం కురిపించారని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారులను అభినందించారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈనెల 11 12 13 తేదీలలో విజయవాడలోని ఎస్వీఆర్ఎంసి హై స్కూల్ ఆవరణంలో అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు జరిగాయని పేర్కొన్నారు. ఈ పోటీల్లో మా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు నైపుణ్యంతో పతకాలు సాధించారని తెలిపారు. మౌనిక 43 కేజీ విభాగం గోల్డ్ మెడల్ ( స్క్వాడ్, బెంచ్ ప్రెస్, డెడ్ లిఫ్ట్ ) తో కలిపి, వెన్నెల 59 కేజీ విభాగంలో గోల్డ్ మెడల్, రాజేశ్వరి 43 కేజీ విభాగం సిల్వర్ మెడల్, సుల్తానా 46 కేజీ విభాగం సిల్వర్ మెడల్, ఆదిలక్ష్మి 38 కేజీ విభాగం బ్రాంజ్ మెడల్, ఫాతిమా 43 కేజీ విభాగం బ్రాంజ్ మెడల్, ఎన్. శివ 63 కేజీ భాగం సిల్వర్ మెడల్, టి. ఉరుకుంద 53 కేజీ విభాగం సిల్వర్ మెడల్, టి. వెంకటేష్ 66 కేజీ విభాగం సిల్వర్ మెడల్, నరసింహ 53 కేజీ విభాగం బ్రాంజ్ మెడల్, వి. శ్రీరామ్ 56 కేజీ విభాగం సిల్వర్ మెడల్, ఎన్ శివకుమార్ 59 కేజీ విభాగం బ్రాంచ్ మెడల్, టి. హనుమేష్ 46 కేజీ విభాగం బ్రాంచ్ మెడల్ ను సాధించి పాఠశాల కీర్తిని దేశ వ్యాప్తంగా చాటి చెప్పారని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల్, హరి, పాపన్న, శివ శంకర్, వీరన్న, సునంద, యశోద, అనురాధ, లక్ష్మీదేవి, రవీంద్ర, నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు.

బుధవారం,
జూలై 15 2026
న్యూస్ నేడు
newsnedu.com

## బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ హరిత

**జపురుల్లా సీఐగా,కృపావర కుమారీ ఎస్ఐగా పదోన్నతి సన్మానించిన ఎమ్మెల్యే..**





**నందికొట్కూరు న్యూస్ నేడు:** నంద్యాల జిల్లా నందికొట్కూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖలో నూతన ఎస్సైగా ఎం హరిత మంగళవారం ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈమె బనగానపల్లెలో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తూ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు.నందికొట్కూరులో ఎక్సైజ్ ఎస్ఐ జపురుల్లా మరియు హెడ్ కానిస్టేబుల్ కృపావర కుమారి పదోన్నతులు పొందారు.ఎస్ఐ జపురుల్లా సీఐగా పదోన్నతి కల్పించి డోన్ సీఐగా నియమించారు. అదేవిధంగా ఇక్కడ హెడ్ కానిస్టేబుల్ గా ఉన్న కృపావర కుమారికి ఎస్సైగా పదోన్నతి కల్పించి కోడుమూరు ఎస్సైగా నియమించారు.

**పదోన్నతులు పొందిన వారిని సత్కరించిన ఎమ్మెల్యే**

సీఐ రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పదోన్నతులు పొందిన జపురుల్లా,కృపావర కుమారీ లను నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మరియు సీఐ,సిబ్బంది శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ విధులను బాధ్యతాయుతంగా సమర్థవంతంగా పనిచేస్తూ శాఖకు మంచి పేరు తీసుకురావాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ, తహసిల్దార్ శ్రీనివాసులు, సిబ్బంది పద్మనాభం,శేఖరయ్య,శివన్న, సుధాకర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యోదయ అన్నా యోజన పథకం కుదించే యువజనను మానుకోవాలి

**సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి**




**న్యూస్ నేడు,పత్తికొండ :** కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఆకలి తీర్చడానికి వామపక్షాల ఒత్తిడితో ప్రవేశపెట్టిన అంత్యోదయ అన్నయోజన పథకాన్ని బిజెపి కేంద్ర ప్రభుత్వం కుదించాలని చేస్తున్న ప్రయత్నాన్ని విరమించుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సీనియర్ నాయకులు రంగారెడ్డి సూచించారు. ఈ మేరకు పత్తికొండలో మంగళవారం గుత్తి సర్కిల్ నందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి దస్తగిరి అధ్యక్షుడు వహించగా వెంకటేశ్వర రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు అన్నం పెట్టేటటువంటి పథకాన్ని కుదించడానికి అదేవిధంగా మహిళలకు ఉజ్వల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చేటటువంటి పథకాన్ని రద్దు చేయడానికి రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రవిచంద్ర కాశన్న శివశంకర్ గోపాల్ బుజులు, నరసన్న రాజుల కారప్ప సురేంద్ర మధు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కళానంది పురస్కార గ్రహీతలకు రంగస్థల ఐక్యవేదిక అభినందన సభ



**కర్నూలు, న్యూస్ నేడు:** కర్నూలు జిల్లా రంగస్థల కళాకారుల ఐక్యవేదిక నిర్వహణ,,,,,,హైదరాబాద్ నగరం నందలి త్యాగరాయ గాన సభ , మన కళాక్షేత్ర ఫౌండేషన్, , ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ 24 క్రాఫ్ట్ హైదరాబాద్ వారిజాతీయ కళానంది పురస్కారాలను, రంగస్థల పురస్కార అందుకున్న కర్నూలు జిల్లా రంగస్థల కళాకారులను 16వ తేదీ గురువారం ఉదయము పదిన్నర గంటలకు, కర్నూలు జిల్లా కేంద్ర గ్రంథాలయం, పాత బస్టాండ్, కర్నూలు నందు అభినందన సభ మరియు ఆత్మీయ సన్మాన కార్యక్రమం, కర్నూలు జిల్లా రంగస్థల కళాకారుల ఐక్యవేదిక, అధ్యక్షులు ఎన్టీఆర్ అవార్డు గ్రహీత, పి హనుమంతరావు చౌదరి, ప్రధాన కార్యదర్శి, వివి రమణాచారి, సమన్వయకర్త డాక్టర్ భైలుప్పల షఫీయులా, వివిధ రంగాలలో పురస్కారాలు అందుకున్న కళాకారులను ఘనంగా ఆత్మీయ సన్మానం నిర్వహించనున్నారు. ఈ అభినందన సభ కార్యక్రమానికి కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర గారు ముఖ్య అతిథిగా పాల్గొని కళాకారుల ను, అభినందించనున్నారు, కావున కర్నూలు జిల్లా రంగస్థల, కళాకారులు రంగస్థల,ప్రేమికులు, రంగస్థల సమాజాల ప్రతినిధులు, జాతీయ, కళానంది పురస్కార గ్రహీతలకు, అభినందనలు తెలియజేయ,వలసినదిగా హృదయపూర్వక ఆహ్వానం .

## విద్యా,గృహ రుణాలు,ఎఫ్‌పీఓ ఫైనాన్సింగ్‌పై ప్రత్యేక దృష్టి అవసరం







**-- డి సి సి, డి ఎల్ ఆర్ సి రివ్యూ సమావేశంలో బ్యాంక్ అధికారులు**

**నంద్యాల, జూలై 14 :** మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (ణజజ), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (ఖూ=జ) సమావేశంలో జిల్లాలో బ్యాంకుల రుణాల పంపిణీ, వార్షిక రుణ ప్రణాళిక అమలు, వివిధ ప్రభుత్వ పథకాల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. సమావేశంలో వ్యవసాయ, ఇతర రంగాల్లో 136.32 శాతం రుణాల సాధన నమోదైనా, పునరుత్పాదక ఇంధన రంగంలో 527 శాతం సాధన వల్లే మొత్తం పురోగతి పెరిగిందని పేర్కొన్నారు. ఈ రంగంలో రూ.9.37 కోట్ల లక్ష్యానికి గాను రూ.49 కోట్ల మేర రుణాలు మంజూరైనట్లు వివరించారు. విద్యా రుణాలు, గృహ నిర్మాణ రుణాల పంపిణీ ఆశించిన స్థాయిలో లేదని, కొత్త రుణ ఖాతాల పెంపుపై బ్యాంకులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పొటెన్షియల్ లింక్డ్ ప్లాన్ (ఞూౌ), కిసాన్ క్రెడిట్ కార్డు (ఖజజ) సాచురేషన్ అంశాలపై సమీక్షిస్తూ, గుర్తించిన అవకాశాలు, లక్ష్యాలు, వాస్తవ అవసరాల మధ్య సమన్వయం ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రతి సంవత్సరం రూపొందించే యూనిట్ కాస్ట్ బుక్‌లెట్‌లో కొత్త మౌలిక సదుపాయాలు, వినూత్న వ్యాపార నమూనాలను చేర్చేందుకు సంబంధిత శాఖలు ప్రతిపాదనలు అందించాలని, అలాగే కొత్త పంటల విధానాలకు అనుగుణంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ రూపొందించి ఫైనాన్సింగ్‌కు కొత్త అవకాశాలు కల్పించాలని చర్చించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు (FPO\T) బ్యాంకు రుణాల అనుసంధానం ఆశించిన స్థాయిలో జరగడం లేదని, పెండింగ్‌లో ఉన్న రుణ దరఖాస్తులను వేగంగా పరిష్కరించి ఎఫ్‌పీఓలకు తగిన ఆర్థిక సహకారం అందించాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. అలాగే ్రావీఖీవీజు, ్రావీజు+్రా, విద్యా రుణాల లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కొత్త రుణ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని బ్యాంకులు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ అనిల్ కుమార్, ఆర్‌బీఐ ఎల్‌డీఓ రామకృష్ణారెడ్డి, నాబార్డ్ డీడీఎం కార్తీక్, ఎల్‌డీఎం అయ్యపురెడ్డి, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సంక్షేమ సంస్థలు, వ్యవసాయ అనుబంధ శాఖలు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పరిశ్రమల ఏర్పాటులో వేగం పెంచండి..

- పెండింగ్ ప్రాజెక్టులు, రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి
- జిల్లా పరిశ్రమలు ఉ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



కర్నూలు కలెక్టరేట్ , న్యూస్ నేడు: జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిని మరింత వేగవంతం చేసి, కొత్త పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న పరిశ్రమల అనుమతులు, భూసేకరణ, రుణాల మంజూరు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా పరిశ్రమలు ఉ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ (డి ఐ ఈ పి సి) సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. జిల్లాలో పారిశ్రామిక ప్రగతి, సింగిల్ డెస్క్ అనుమతులు, ఎంఎస్ఎంఈ పార్కులు, పీఎంఈజీపీ, విశ్వకర్మ యోజన, పెట్టుబడి ప్రాజెక్టుల పురోగతిపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గత సమావేశం అనంతరం అందిన 22 దరఖాస్తుల్లో 19కు అనుమతులు మంజూరు కాగా, కాలుష్య నియంత్రణ మండలికి సంబంధించిన కారణాలతో మూడు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు వివరించారు. వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. పీఎంఈజీపీ పథకంలో బ్యాంకుల వద్ద పెండింగ్‌లో ఉన్న రుణ దరఖాస్తులపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిస్ట్రిక్ట్ మేనేజర్ ఇండస్ట్రీస్ సంజీవ్ రాజు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి , ఏపీఎంఐపి పిడి సుధాకర్ , మార్కెటింగ్ ఏడీ నారాయణమూర్తి , జడ్.ఎం మధుసూదన్ రెడ్డి, డెప్యూటీ ఇంజనీరు పరిశ్రమల శాఖ డేనియల్, డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, డిడి మైనింగ్ నాగిని తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలి

**ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎన్. కృష్ణయ్య డిమాండ్**



న్యూస్ నేడు, పత్తికొండ: గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం, ఊరి పరిశుభ్రత కోసం పగలు, రాత్రి శ్రమిస్తున్న పంచాయతీ కార్మికుల పట్ల అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించడం అత్యంత విచారకరమని, వారు చాలిచాలని వేతనాలతో వారి కుటుంబాలు ఆకలితో అలమటిస్తున్నారని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఇన్ కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక చదువులు రామయ్య భవన్లో పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.పంచాయతీ కార్మికుల వేతనాలు ఒకే విడతలో చెల్లించాలని, ప్రతి నెల 5వ తేదీ లోపు జీతాలు అందేలా శాశ్వత జీవో తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించి మురికికూపాల్లో పనిచేసే కార్మికులకు కనీస రక్షణ పరికరాలైన మాస్కులు, చేతి గ్లోవ్స్, గమ్ బూట్లు ఇవ్వాలని తెలిపారు.కార్మికుల భద్రతకు గ్యారెంటీ లేదని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను సక్రమంగా అమలు చేసి వారి ఆరోగ్యానికి భరోసా కల్పించాలని కోరారు.గ్రామపంచాయతీ అధికారులు ఇప్పటికైనా స్పందించి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పత్తికొండ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యు కారుమంచి ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష , కార్యదర్శి జి.నెట్టికంఠయ్య హెచ్.రంగన్న ఏఐటియుసి తాలూకా గౌరవ అధ్యక్షులు బి.మాదన్న ఏఐటీయూసీ తాలూకా ఉపాధ్యక్షులు గుండు బాషా, రాజప్ప గ్రామపంచాయతీ కార్మికులు అంజి , నరసింహ, పెద్ద వీరన్న రామచంద్ర రంగస్వామి , తదితరులు పాల్గొన్నారు.-

----


## 18న చెక్ బౌన్స్ కేసులు పరిష్కరించుకోండి



కర్నూలు, న్యూస్ నేడు : జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు, కర్నూలు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కార్యదర్శి బి లీలా వెంకట శేషాద్రి మంగళవారం బ్యాంక్ అధికారులు, న్యాయవాదులు, ఫైనాన్స్ అధికారులతో ఈ నెల 18న జరగబోయే స్పెషల్ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ స్పెషల్ లోక్ అదాలత్ లో వీలైనన్ని ఎక్కువ చెక్ బౌన్స్ కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు.ఈ అవకాశమును కక్షిదారులు మరియు బ్యాంక్ అధికారులు, ఫైనాన్స్ అధికారులు, న్యాయవాదులు అందరూ ఉపయోగించుకొని , తమ తమ చెక్ బౌన్స్ కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించుకోవాలని కోరారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**చాగలమర్రి: జూలై 14 ( న్యూస్ నేడు )**


మృతి చెందిన నాగరాజు

చాగలమర్రి పట్టణంలోని న్యూ బిల్డింగ్స్ కాలనీలో నివాసముంటున్న నాగరాజు (40) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రాజారెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల న్యూబిల్డింగ్స్ కాలనీకి చెందిన నాగరాజు గత కొంత కాలంగా అనారోగ్యం తో సతమతమవుతూ జీవితంపై విరక్తి చెంది ఇంట్లోని కొక్కికి చీరతో ఉరేసుకున్నాడు. ఇది గమనించిన అతని భార్య వెంటనే చీరను కత్తిరించి స్థానికుల సహాయంతో హుటాహుటీన కేరళ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం ఆళ్ళగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ వివరించారు. మృతునికి భార్య,ఇద్దరు సంతానం కలరు.

## జూనియర్ లెక్చరర్ ఎల్లన్నకు పదోన్నతి

**స్కూల్ అసిస్టెంట్ నుండి డిగ్రీ లెక్చరర్ దాకా..**



**మిడుతూరు (నందికొట్కూరు) న్యూస్ నేడు:** స్కూల్ అసిస్టెంట్ నుండి తమ ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి డిగ్రీ లెక్చరర్ దాకా ఎదిగారు మచ్చుకంటి ఎల్లన్న..ఈయన నంద్యాల జిల్లా మిడుతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా ఉన్న ఎల్లన్న డిగ్రీ లెక్చరర్ గా పదోన్నతి పొందారు.కర్నూలు ఫర్ మెన్ డిగ్రీ కళాశాల లెక్చరర్ గా నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.2023 లో మిడుతూరు జూనియర్ కళాశాలకు ఫిజిక్స్ (భౌతికశాస్త్రం) లెక్చరర్ గా వచ్చారు.గత సంవత్సరం నుండి ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు.ఈ స్థానంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా ఇదే కళాశాలలో పనిచేస్తున్న ఏ. తిరుమలేశ్వర్ రెడ్డిని నియమించారు.ఇక్కడ మూడేళ్ల కాలంలో పనిచేసిన ఎల్లన్న కళాశాల విద్యార్థులను విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు మిమిక్రీ ద్వారా విద్యార్థులను ఉత్సాహపరిచే వారనడంలో సందేహం లేదు.

**ఎల్లన్న ఉద్యోగ ప్రస్థానం**

స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడిగా ఎన్నికై వెలుగోడు మండలం వేల్పనూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2005 నుండి 2009 వరకు..2011 వరకు మిడుతూరు జడ్పీహెచ్ఎస్,2012 లో ఏపీపీఎస్సీ పరీక్షలు ఎంపికై గోనెగండ్ల జూనియర్ కళాశాలలో మొదటి లెక్చరర్ గా ఆరు సంవత్సరాల పాటు పని చేశారు.

---------

# చిన్న గాయం అని నిర్లక్ష్యం చేయకండి...
# అది మీ కాలును కోల్పోయే పరిస్థితికి దారి తీయవచ్చు!

మధుమేహం (డయాబెటిస్) ఉన్నవారికి పాదంపై ఏర్పడే చిన్న గాయం కూడా చాలా ప్రమాదకరంగా మారవచ్చు. చిన్న గాటు, ముల్లు గుచ్చుకోవడం, చెప్పు వల్ల ఏర్పడిన బొబ్బ, లేదా పాదంలో పగుళ్ల వంటి చిన్న సమస్యలను నిర్లక్ష్యం చేస్తే, అవి తీవ్రమైన ఇన్ఫెక్షన్‌గా మారి చివరకు కాలు తొలగించాల్సిన పరిస్థితికి దారితీయవచ్చు.

డయాబెటిస్ వల్ల పాదాల్లో నరాలు దెబ్బతిని స్పర్శ తగ్గిపోతుంది. అందువల్ల గాయం అయినా, నొప్పి తెలియక చాలామంది పట్టించుకోరు. అదే సమయంలో రక్త ప్రసరణ కూడా తగ్గిపోవడంతో గాయం త్వరగా మానదు. ఈ కారణంగా ఇన్ఫెక్షన్ వేగంగా వ్యాపించే అవకాశం ఉంటుంది. అయితే ఒక మంచి విషయం ఏమిటంటే, సమయానికి సరైన చికిత్స తీసుకుంటే చాలా వరకు కాలు తొలగించే పరిస్థితిని నివారించవచ్చు.

ప్లాస్టిక్ మరియు పునర్నిర్మాణ శస్త్రచికిత్స నిపుణులు డయాబెటిక్ ఫుట్ చికిత్సలో కీలక పాత్ర పోషిస్తారు. చాలామంది ప్లాస్టిక్ సర్జరీ అంటే కేవలం అందానికి సంబంధించిన శస్త్రచికిత్సలేనని భావిస్తారు. కానీ వీరు ఇన్ఫెక్షన్ ఉన్న కణజాలాన్ని తొలగించడం, చర్మ మార్పిడి, ఫ్లాప్ సర్జరీలు ద్వారా గాయాలను మూసివేయడం, కాలును కాపాడడం మరియు తిరిగి నడిచేలా చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారు.



### మీ పాదాలను ఎలా కాపాడుకోవాలి?

- ప్రతిరోజూ పాదాలను జాగ్రత్తగా పరిశీలించండి.
- ఇంట్లో కూడా చెప్పులు లేకుండా నడవకండి.
- సరైన సైజు, సౌకర్యవంతమైన చెప్పులు ధరించండి.
- రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణలో ఉంచండి.
- పాదంపై చిన్న గాయం కనిపించినా, వాపు, ఎర్రబారడం, చీము, దుర్వాసన లేదా నల్లగా మారడం కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

నొప్పి లేదని గాయం చిన్నదని అనుకోకండి. డయాబెటిస్ వల్ల నరాల స్పందన తగ్గిపోవడంతో ప్రమాదకరమైన గాయాలు కూడా నొప్పి లేకుండా ఉండవచ్చు.

ఈ ప్లాస్టిక్ సర్జరీ డే సందర్భంగా ఒక ముఖ్యమైన విషయాన్ని గుర్తుంచుకుందాం. డయాబెటిక్ ఫుట్ గాయం అత్యవసర వైద్య సమస్య. సరైన సమయంలో చికిత్స తీసుకుంటే కాలు మాత్రమే కాదు, వ్యక్తి స్వతంత్ర జీవితం, ఉపాధి, జీవన నాణ్యత కూడా కాపాడుకోవచ్చు.

"ఈ రోజు చిన్న గాయాన్ని నిర్లక్ష్యం చేస్తే... రేపు మీ కాలును కోల్పోయే పరిస్థితి రావచ్చు. అప్రమత్తంగా ఉండండి -- త్వరగా చికిత్స తీసుకోండి మీ కాలును కాపాడుకోండి."



డా. కమ్మిటి వరుణ్ తేజ్
కన్సల్టెంట్ ప్లాస్టిక్ మరియు కాస్మెటిక్ సర్జన్
కిమ్స్ సవీర, అనంతపురం.

## కర్నూలులో ప్యారా లీగల్ వాలంటీర్ల ఎంపిక

**కర్నూలు , న్యూస్ నేడు :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూల్ నందు ప్యారా లీగల్ వాలంటీర్లుగా వ్యవహరించడానికి క్రింది విభాగాల నుండి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. పారా లీగల్ వాలంటీర్ ల కు దరఖాస్తు చేసుకోవడానికి ఉపాధ్యాయులు మరియు విశ్రాంత ఉపాధ్యాయులు, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, మరియు సీనియర్ సిటిజన్లు, మాజీ సైనిక ఉద్యోగులు, యూనివర్సిటీ మరియు కళాశాల విద్యార్థులు, యూత్ క్లబ్ సభ్యులు, అంగన్వాడీ కార్యకర్తలు, సోషల్ వర్కర్లు మరియు ఎన్జీవోలు, వైద్యులు, లా విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అర్హులు. ఈ ప్యారా లీగల్ వాలంటీర్లుగా ఎంపిక కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు టెన్త్ క్లాస్ పాస్ అయి ఉండాలి. అర్హులైన అభ్యర్థులు తమ పూర్తి వివరాలు, మెయిల్ ఐడి, ఫోన్ నెంబర్, పాస్పోర్ట్ సైజు ఫోటోతో పాటు టెన్త్ క్లాస్ పాస్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీ,సోషల్ యాక్టివిటీస్ జిరాక్స్ కాపీలను బయోడేటాకు జత చేసి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో పోస్ట్ ద్వారా కానీ వ్యక్తిగతంగా కానీ అందజేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి కోరారు.



## పొలం పిలుస్తుంది కార్యక్రమం..



**కర్నూలు, న్యూస్ నేడు:** కల్లూరు మండలము లక్ష్మీపురం గ్రామము లో పొలం పిలుస్తుంది కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఖరీఫ్ 2026 ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు సరిగా లేనందున సాగు చేసిన పత్తి, వేరుశనగ, టమోటా పంటలు వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద రైతులు పంటల బీమా ఈ నెల 15 తేదీ లోపల చేయించుకోవాలని మరియు వరి , మొక్కజొన్న, కందులు, జొన్న, ఆముదము, మిరప, కొర్ర, సజ్జలు, ఉల్లి వేసిన రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పంట పథకం కింద ఈ నెల జూలై 31 వ తేదీలో పంటల భీమా చేయించుకోవాలి క్రాప్ లోనూ తీసుకున్న రైతులు బ్యాంకు ద్వారా ఇన్సూరెన్స్ పొందవచ్చుని, నాన్లోని రైతులు కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ప్రతి రైతు కచ్చితంగా తప్పనిసరిగా పంటల బీమా ప్రతి రైతు రైతు సేవ కేంద్రం ద్వారా క్రాప్ సోనూ సర్టిఫికెట్ తీసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేయడమయినది. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి శ్రీ డి. విష్ణు వర్ధన్ రెడ్డి కల్లూరు లక్ష్మీపురం గ్రామ రైతులకు అవగాహన కల్పించడం జరిగినది

# 201 కుటుంబాల వందేళ్ల సమస్యకు పరిష్కారం

- పుల్లడిగుంట గ్రామ ప్రజలకు తీపి కబురు
- నిషేధిత జాబితాలో ఉన్న ఇళ్ల స్థలాలకు పూర్తి హక్కులు
- శెట్టిపల్లి, వట్టిచెరుకూరు, కుంగుంది బాటలో పుల్లడిగుంట
- మంత్రి అనగాని సత్యప్రసాద్




**అమరావతి, జూలై 14 :** దీర్ఘకాలికంగా నిషేధిత జాబితాలో ఉండి హక్కులకు నోచుకొని గ్రామాలకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందిస్తోంది. తాజాగా వందేళ్ల నుండి నిషేధిత జాబితాలో ఉండి హక్కులకు నోచుకొని పుల్లడిగుంట గ్రామ ప్రజలందరి సమస్యను తీర్చింది. ఈ గ్రామంలో ఉన్న 201 కుటుంబాలకు సంబంధించిన ఇళ్లు అన్ని కూడా నిషేధిత జాబితాలో ఉన్నాయి. వందేళ్ల క్రితమే ఈ గ్రామంలో ఇళ్లు నిర్మించుకున్నారు. ఎప్పటి నుండో గ్రామ పంచాయితీకి పన్నులు కడుతున్నారు. చాలా ఏళ్ల కాలం నుండి కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నారు. ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం కార్నెపాడు రెవెన్యూ గ్రామానికి హెమ్లేట్ గా ఉన్న పుల్లడిగుంట ప్రజలు తమ సమస్యను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకొచ్చారు. తోపు పోరంబోకుగా వర్గీకరించబడ్డ తమ గ్రామం మొత్తం ఉన్న ప్రాంతాన్ని నిషేధిత జాబితా నుండి తొలగించి గ్రామ ప్రాంతం గా వర్గీకరించాలని కోరుతూ ఆ గ్రామ పంచాయితీ తీర్మానం చేసి పంపించింది. ఈ సమస్య తీవ్రతను గమనించిన మంత్రి అనగాని సత్యప్రసాద్ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆదేశాల మేరకు అధికారులతో గ్రామ రికార్డులను పరిశీలించారు. వందేళ్ల నుండి అక్కడ ప్రజలు ఇళ్లు నిర్మించుకొని ఉంటున్నారని, 8.51 ఎకరాల్లో ఇళ్లు, అంతర్గత రోడ్లు నిర్మించి ఉన్నాయని రీ సర్వేలో తేలిందని నిర్ధారించారు. ఈ ఇళ్లకు పక్కనే ప్రభుత్వ ఉర్దూ పాఠశాల, రామలయం, మజిద్ కూడా ఉంది. వీటితోపాటు ఎకరం 27 సెంట్లు ఖాళీ భూమి కూడా ఉంది. జిల్లా అధికారుల నుండి వచ్చిన నివేదిక ఆధారంగా తోపు పోరంబోకుగా ఉన్న భూమిని గ్రామ ప్రాంతంగా మార్చాలని, ఖాళీ స్థలాన్ని ప్రభుత్వ స్థలంగా పేర్కొనాలని, ఇళ్ల స్థలాలు ఉన్న 8.51 ఎకరాలను నిషధిత జాబితా నుండి తొలగించాలని రెవెన్యూ శాఖ ప్రతిపాదించింది. అదే విధంగా పక్కనే ఉన్న ఎకరం 27 సెంట్లను ప్రభుత్వ స్థలంగా పేర్కొంటూ, ఈ స్థలం తోపాటు ప్రభుత్వ ఉర్దూ పాఠశాల, రామలయం, మజీద్ స్థలాలను నిషేధిత జాబితాలో ఉంచాలని కోరుతూ రాష్ట్ర మంత్రి వర్గానికి ప్రతిపాదనలు పంపగా అనుమతి లభించింది. దీంతో పుల్లడిగుంట వందేళ్ల సమస్యకు పరిష్కారం చూపుతూ ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు ఇవ్వనున్నారు.

### ముమ్ముందు మరిన్ని దీర్ఘకాలిక రెవెన్యూ సమస్యలకు పరిష్కారం

దీర్ఘకాలికంగా పెడింగ్ లో ఉండి హక్కులకు నోచుకొని గ్రామలకు విముక్తి కల్గించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. తిరుపతి జిల్లా శెట్టి పల్లి గ్రామంలో దశాబ్దాల కాలం నుండి హక్కుల్లేక ఇబ్బందులు పడుతున్న రెండు వేలమంది సమస్యను పరిష్కరించి వారి జీవితాల్లో వెలుగు నింపామన్నారు. అదే విధంగా బ్రిటీష్ అధికారుల చేసిన పొరపాటు కారణంగా 120 ఏళ్ల నుండి నిషేధిత జాబితాలో ఉన్న మండల కేంద్రమైన వట్టి చెరుకూరులోని 5వేల మంది ప్రజలకు వారి ఆస్తులపై హక్కులు కల్పించామన్నారు. ఆ తర్వాత కుప్పం నియోజకవర్గంలోకి కుంగుంది గ్రామంలో 61 ఏళ్ల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి 322 మంది పేదలకు డికేటీ పట్టాలను అందజేశామన్నారు. వ్యక్తులకు కాకుండా సమూహంగా ఒకే రకమైన సమస్య ఎదుర్కొంటున్న వారికి హక్కులు కల్పించేందుకు రెవెన్యూ శాఖ విశేషంగా కృషి చేస్తోందని, ముమ్ముందు ఇలాంటి సమస్యలున్న గ్రామాలకు విముక్తి కల్పిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# ముద్రగడ మృతికి జగన్ దిగ్భ్రాంతి

**మరణవార్త నన్ను ఎంతగానో బాధించింది**

**సంతాప ప్రకటనలో జగన్ వెల్లడి**

అమరావతి,జూలై 14 : ప్రముఖ కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మృతి పట్ల వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముద్రగడ మరణవార్త తనను ఎంతగానో బాధించిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో మా పార్టీ సీనియర్ నాయకులు, నాకు పితృసమానులైన ముద్రగడ పద్మనాభం గారి మరణవార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన క్రమంగా కోలుకుంటున్నారనే వార్త మాకు ఎంతో ధైర్యాన్నిచ్చింది. సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి మన మధ్యకు వస్తారని ఆశిస్తున్న సమయంలోనే ఆయన ఇలా శాశ్వతంగా దూరం కావడం అత్యంత బాధాకరం. ఐదు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎంపీగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు చిరస్మరణీయమైన సేవలందించిన ముద్రగడగారు విలువలకు కట్టుబడి రాజకీయాలు చేశారు. పదవులకన్నా ప్రజలనే గొప్పగా భావించారు. తన జీవితాంతం పేదల బతుకుల్లో మార్పు కోసం తపించారు. ముఖ్యంగా కాపు సామాజికవర్గానికి పెద్దదిక్కుగా నిలిచి, వారి సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేశారు. తాను నమ్మిన మాటకు కట్టుబడి నిలబడే తత్వం, మంచికోసం ఎంతదూరమైనా వెళ్లే ధైర్యం ఆయన సొంతం. ఆత్మగౌరవానికి, నిజాయితీకి, వ్యక్తిత్వానికి ఆయన నిలువెత్తు రూపం. ముద్రగడగారి మరణం ఆయన కుటుంబానికే కాదు.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, ఆయనను అభిమానించే లక్షలాది మందికి తీరని లోటు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబసభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని, ముద్రగడగారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రత్యేక పూజలు

- చిప్పగిరిలో 101 బిందెలతో అభిషేకం చేసిన ఎమ్మెల్యే వీరాభిమాని విజయ్ కుమార్ --
- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి



**ఆలూరు న్యూస్ నేడు:** ఆలూరు నియోజకవర్గంలోని చిప్పగిరి మండలం చిప్పగిరి గ్రామంలో వెలసిన శ్రీ భం భం బాబా సాయిబ్ స్వామి సన్నిధిలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి వీరాభిమాని విజయ్ కుమార్ స్వామివారిపై 101 బిందెలతో పవిత్ర జలాభిషేకం నిర్వహించి తన భక్తిని చాటుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి శ్రీ భం భం బాబా సాయిబ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యేకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు సమర్పించారు. ఈ సందర్భంగా స్వామివారి అనుగ్రహంతో రాష్ట్రంలో, ముఖ్యంగా ఆలూరు నియోజకవర్గంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భక్తి, సేవా భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు రైతాంగ శ్రేయస్సు కోసం చేసిన ప్రార్థనగా నిలిచిందన్నారు. వర్షాభావ పరిస్థితులు తొలగి చెరువులు, కుంటలు నిండిపోవాలని, ప్రతి రైతు కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీవీఆర్ అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## విద్యార్థులకు యూనిఫాం కిట్లు పంపిణీ



మంత్రాలయం న్యూస్ నేడు : - మండల పరిధిలోని సూగురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి, గోపాల్ స్కూల్ యూనిఫాం లను పంపిణీ చేశారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చప్ప, ఎలిమేంటరి స్కూల్ ప్రదానోపాధ్యాయులు రామాంజనేయులు అధ్వర్యంలో విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఛైర్మెన్ హనుమంతు, ఎలిమేంటరి స్కూల్ ఛైర్మెన్ రాముడు, టిడిపి నాయకులు రవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 26న కోసిగిలో వాల్మీకి బోయ చైతన్య సదస్సును జయప్రదం చేయండి

**ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ,రాష్ట్ర అధ్యక్షులు బి లక్ష్మన్న**



మంత్రాలయం , న్యూస్ నేడు : - మంత్రాలయం నియోజకవర్గం కోసిగి లో ఈ నెల 26 న జరిగే వాల్మీకి బోయ చైతన్య సదస్సు ను జయప్రదం చేయాలని ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి లక్ష్మన్న పిలుపునిచ్చారు. మంగళవారం లక్ష్మన్న నివాసంలో వాల్మీకి రాష్ట్ర నాయకులు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాంభీంనాయుడు, గణేకల్లు పరమేష్, వగరూరు వెంకటరాముడు, ఎమ్మిగనూరు బిటి లక్ష్మన్న లతో సమావేశం అయ్యారు. అనంతరం లక్ష్మన్న మాట్లాడుతూ వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించాలని గత 40 ఏళ్లకు పైగా ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. వాల్మీకి బోయల ఎస్టీ బిల్లు కేంద్రంలో పెండింగ్లో ఉందని, బిల్లు పాస్ అయ్యేంత వరకు పోరాటం చేపడతామన్నారు.

బుధవారం, జులై 15 2026

న్యూస్ నేడు
newsnedu.com

# చెన్నై హెడ్ కోచ్ పదవికి ఫ్లెమింగ్ రాజీనామా..

## కొత్త కోచ్ రేసులో హేమంగ్ బదానీ, ద్రవిడ్

ఐపీఎల్ చరిత్రలోనే విజయవంతమైన కోచ్‌ల్లో ఒకరైన స్టీఫెన్ ఫ్లెమింగ్ చెన్నై సూపర్ కింగ్స్ తో తన అనుబంధాన్ని ముగించారు. ఏకంగా 18 ఏళ్లపాటు సీఎస్కేతో కలిసి పని చేసిన ఆయన చెన్నై హెడ్ కోచ్ పదవి నుంచి తప్పుకున్నారు. తాము, ఫ్లెమింగ్ ఉమ్మడిగా ఈ నిర్ణయానికి వచ్చినట్లు చెన్నై సూపర్ కింగ్స్ సోమవారం ప్రకటించింది. చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్తుతం సంధి దశలో ఉంది. సీఎస్కేకు క్రేజ్ తీసుకొచ్చిన ధోనీ కెరీర్ చరమాంకంలో ఉంది. దీంతో రుతురాజ్ గైక్వాడ్‌కు కెప్టెన్సీ పగ్గాలు అప్పగించారు. గత మూడు సీజన్లలో చెన్నై ఆశించిన స్థాయిలో విజయాలు సాధించలేకపోయింది. 2024, 2025, 2026 సీజన్లలో లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. చెన్నై సూపర్ కింగ్స్ సిస్టర్ ఫ్రాంచైజీ అయిన టెక్సాస్ సూపర్ కింగ్స్ సైతం ఈ ఏడాది మేజర్ లీగ్ క్రికెట్‌లో చివరి స్థానానికి పరిమితమైంది. ఈ జట్టు బాధ్యతలను కూడా ఫ్లెమింగ్ పర్యవేక్షించేవారు. ఫ్రాంచైజీకి చెందిన జట్లు వరుసగా విఫలం అవుతున్న నేపథ్యంలో ఫ్లెమింగ్‌తో అనుబంధాన్ని సూపర్ కింగ్స్ తెంచుకుందని భావిస్తున్నారు. ఐపీఎల్‌తోపాటు అమెరికా, సౌతాఫ్రికాల్లోని సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీల బాధ్యతల నుంచి కూడా ఫ్లెమింగ్ తప్పుకున్నారు. 2008లో ఐపీఎల్ తొలి సీజన్లో ఆటగాడిగా చెన్నై సూపర్ కింగ్స్‌తో అనుబంధాన్ని మొదలుపెట్టిన ఫ్లెమింగ్.. 2009 సీజన్లో హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టారు. 2026 సీజన్ ముగిసే వరకు ఆయన సీఎస్కే ప్రధాన కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 17 ఏళ్లకుపైగా చెన్నై హెడ్ కోచ్‌గా వ్యవహరించిన న్యూజిలాండ్ మాజీ కెప్టెన్.. బలమైన ఆధునిక క్రికెట్ సామ్రాజ్యాన్ని నిర్మించారు. ఫ్లెమింగ్ మార్గదర్శకత్వంలో చెన్నై సూపర్ కింగ్స్ ఐదు ఐపీఎల్ టైటిల్స్ సాధించడంతోపాటు రెండు ఛాంపియన్స్ లీగ్ టైటిళ్లు గెలుపొందింది. 12సార్లు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన సీఎస్కే పదిసార్లు ఫైనల్‌కు చేరుకుంది. కోచ్ ఫ్లెమింగ్, కెప్టెన్ ధోనీ మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయి. వీరిద్దరికీ మేనేజ్‌మెంట్ పూర్తి స్వేచ్ఛను ఇవ్వడంతో చెన్నై సూపర్ కింగ్స్ ఈ స్థాయిలో విజయాలు సాధించగలిగింది.



ఫ్రాంచైజీ క్రికెట్లో ఆటగాళ్లు, సహాయక సిబ్బందిపై తీవ్రమైన ఒత్తిడి ఉంటుంది. కానీ ధోనీ, ఫ్లెమింగ్ కలిసి డ్రెస్సింగ్ రూమ్‌లో వాతావరణం ఎప్పుడూ ప్రశాంతంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. వీరిద్దరూ ఒకరి నిర్ణయాలను మరొకరు గౌరవిస్తూ.. తమ పరిధులను అర్థం చేసుకుంటూ.. ప్రశాంతంగా పని చేసుకొని పోయేవారు. ఒకరిపై మరొకరికి అపారమైన నమ్మకం ఉండేది. సీఎస్కే తరఫున ఆడిన చాలా మంది ఆటగాళ్లు అక్కడి డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం గురించి ఇప్పటికీ గొప్పగా చెబుతుంటారు. "పద్దెనిమిదేళ్లు అనేది స్పోర్ట్స్‌లో లైఫ్ టైమ్, పూర్తి కృతజ్ఞతా భావంతో నేను వీడ్కోలు పలుకుతున్నా. సీఎస్కేతో నేను గడిపిన కాలం నా కోచింగ్ కెరీర్లోనే ఎంతో గొప్పది. మనం సాధించిన ప్రతి దానికీ నేను గర్విస్తున్నాను. మనం ఎన్నో మర్చిపోలేని విజయాలను ఆస్వాదించాం, ఎన్నో క్లిష్ట పరిస్థితులను అధిగమించాం. జీవితాంతం నాతో నిలిచిపోయే జ్ఞాపకాలను సంపాదించుకున్నాను" అని చెన్నై హెడ్ కోచ్ పదవి నుంచి తప్పుకుంటున్న సందర్భంగా స్టీఫెన్ ఫ్లెమింగ్ వ్యాఖ్యానించారు. ఫ్లెమింగ్ హెడ్ కోచ్ పదవి నుంచి తప్పుకుంటున్న వేళ సీఎస్కే ఫ్రాంచైజీ యజమాని రూపా గురునాథ్, మేనేజింగ్ డైరెక్టర్ కాశీ విశ్వనాథ్ ఆయనపై ప్రశంసలు గుప్పించారు. ఎలా ఆడాం అనేదే కాకుండా ఓ ఫ్రాంచైజీగా ఎలాంటి స్థానానికి చేరుకోవాలనుకున్నామో నిర్దేశించడంలో ఫ్లెమింగ్ ఎంతో తోడ్పాటును అందించారని కాశీ విశ్వనాథ్ తెలిపారు. నిలకడ, అణకువ, జట్టు ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం ఇవ్వడం అనే విలువలపై ఆధారపడిన ఓ గొప్ప సంస్కృతిని ఫ్లెమింగ్ నిర్మించారంటూ సీఎస్కే ఎండీ కొనియాడారు. చెన్నై హెడ్ కోచ్ పదవి నుంచి ఫ్లెమింగ్ తప్పుకోవడంతో.. ఆయన స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారనే విషయమై చర్చ జరుగుతోంది. ఫ్లెమింగ్ స్థాయికి సరితూగే వ్యక్తిని ఎంపిక చేయడం మేనేజ్‌మెంట్‌కు కత్తి మీద సాము లాంటిదని చెప్పొచ్చు. సీఎస్కే హెడ్ కోచ్ రేసులో ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్ హేమంగ్ బదానీ ముందు ఉన్నట్లు తెలుస్తోంది. టీమిండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ పేరు కూడా వినిపిస్తోంది. కొద్ది సీజన్ల క్రితం సీఎస్కేలోని కీలక వ్యక్తులు ద్రవిడ్‌ను సంప్రదించారని కూడా సమాచారం. ఫ్లెమింగ్ స్థానంలో ధోనీ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపడతాడని.. శాంజూ శాంసన్‌కు కెప్టెన్సీ పగ్గాలు అప్పగిస్తారనే ప్రచారం కూడా జరుగుతోంది.



## అభిషేక్ శర్మ ఖాతాలో విచిత్రమైన రికార్డు..!

సౌతాంప్టన్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన ఆఖరి ఐదో టీ20 మ్యాచ్ టీమిండియాకు ఏమాత్రం కలిసిరాలేదు. ఈ మ్యాచ్‌లో భారత్ ఘోర పరాజయం పాలై సిరీస్‌ను చేజార్చుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచులో టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మ ఓ అరుదైన రికార్డు సాధించాడు. సౌతాంప్టన్ మ్యాచులో అభిషేక్ శర్మ ఒక విచిత్రమైన, ఎవరూ ఊహించని అంతర్జాతీయ క్రికెట్ మైలురాయిని అందుకొని రికార్డు పుస్తకాల్లోకి ఎక్కాడు. అభిషేక్ శర్మ.. వన్డే లేదా టెస్ట్ ఫార్మాట్ ఆడకుండా.. అత్యధిక టీ20 మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా నిలిచాడు. శనివారం భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగిన ఐదో టీ20 మ్యాచులో అతడు ఈ ఫీట్ సాధించాడు. ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్.. టీమిండియా తరఫున



ఇప్పటివరకు 53 టీ20 మ్యాచులు ఆడాడు. ఈ క్రమంలోనే వెస్టిండీస్ మాజీ స్పిన్నర్ శామ్యూల్ బద్రీని అధిగమించాడు. అతడు గతంలో టెస్ట్ లేదా వన్డే ఫార్మాట్ ఆడకుండా జాతీయ జట్టు తరఫున అత్యధికంగా 52 టీ20లు ఆడాడు. కాగా ఇటీవల భారత జట్టు టీ20 క్రికెట్‌లో పేలవ ప్రదర్శన చేస్తోంది. ఐర్లాండ్, ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో వరుసగా వైట్ వాష్‌కు గురైంది. దీంతో 1601 రోజుల తర్వాత ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో నెంబర్ వన్ స్థానాన్ని కోల్పోయింది. వరుసగా రెండు టీ20 ప్రపంచకప్ టైటిల్స్ సాధించిన టీమిండియా.. ఇలాంటి ఫలితాలు అందుకోవడం పట్ల క్రీడా విశ్లేషకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు సిరీస్‌లలోనూ అభిషేక్ శర్మ మోస్తరు ప్రదర్శన చేశాడు. ఇంగ్లాండ్‌లో ఐదో టీ20లో సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. ఈ మ్యాచులో టీమిండియా చిత్తుగా ఓడిపోయింది.

## హెడ్ కోచ్ పదవికి మెక్‌కల్లమ్ రాజీనామా..!

ఇంగ్లాండ్ ప్రధాన కోచ్ పదవికి బ్రెండన్ మెక్‌కల్లమ్ రాజీనామా చేశాడు. ఇటీవల జట్టు చెత్త ప్రదర్శనతో విమర్శల పాలైన మెక్‌కల్లమ్ ఆదివారం (జులై 12, 2026) తాను కోచ్‌గా వైదొలుగుతున్నట్టు అధికారికంగా ప్రకటించాడు. 2022 నుంచి బెన్ స్టోక్స్‌తో కలిసి 'బజ్ బాల్' క్రికెట్‌ను ప్రపంచానికి పరిచయం చేసిన అతడు.. తాజాగా ఈ నిర్ణయం తీసుకున్నాడు. బెన్ స్టోక్స్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రోజుల వ్యవధిలోనే మెక్ కల్లమ్ .. తప్పుకోవడం గమనార్హం. మెక్‌కల్లమ్ నిష్క్రమణ బాజ్ బాల్ శకానికి ముగింపు



పలికినట్లయింది. మెక్‌కల్లమ్ 2022 నుంచి ఇంగ్లాండ్ టెస్ట్ కోచ్‌గా ఉన్నాడు. 2025లో వైట్-బాల్ జట్లకు హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. "టెస్ట్ జట్టుకు కోచింగ్ ఇవ్వడం అంటే నాకు చాలా ఇష్టం. మేం కలిసి సాధించిన వాటిపై గర్వపడుతున్నా. ఈ కాలంలో ఎన్నో నమ్మశక్యంకాని విజయాలు, అదే సమయంలో కఠిన ఫలితాలు చూశాం. కానీ ఇదంతా ఆటలో భాగమే. టెస్ట్ జట్టుకు హెడ్ కోచ్ పదవిని అదృష్టం, గౌరవంగా భావిస్తున్నా. నా ఈ ప్రయాణంలో మాకు మద్దతు ఇచ్చిన ఆటగాళ్లు, సిబ్బంది, అభిమానులకు కృతజ్ఞతలు. ఇప్పుడు నా దృష్టి వైట్ బాల్ జట్లకు కోచింగ్ ఇవ్వడంపై ఉంటుంది" అని మెక్ కల్లమ్ తన ప్రకటనలో పేర్కొన్నాడు. 2022లో ఇంగ్లాండ్ టెస్ట్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన మెక్‌కల్లమ్.. అప్పటి కెప్టెన్ బెన్ స్టోక్స్‌తో కలిసి దూకుడైన ఆటకు శ్రీకారం చుట్టాడు. దీనికే 'బజ్‌బాల్' అని పేరొచ్చింది. ప్రారంభంలో బజ్ బాల్ మెరుగైన ఫలితాలు ఇచ్చింది. న్యూజిలాండ్ (3-0), దక్షిణాఫ్రికా (2-1)తో సిరీస్‌లు గెలుచుకుంది. పాకిస్థాన్‌పై 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. కానీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్‌లో మాత్రం ఇప్పటివరకు ఫైనల్ చేరలేకపోయింది. ఇంగ్లాండ్ 2021-23 సైకిల్‌లో నాలుగో స్థానంలో, 2023-25 సైకిల్‌లో ఐదో ప్లేసులో నిలిచింది. ప్రస్తుతం 2025-27 స్టాండింగ్స్‌లో ఏడవ స్థానంలో ఉంది. ఇంగ్లాండ్ ఇటీవల టెస్టుల్లో పేలవ ఫలితాలు అందుకుంది. ఈ ఏడాది ప్రారంభంలో ఆస్ట్రేలియాలో ఇంగ్లాండ్ 4-1తో యాషెస్‌లో పరాజయం పాలైంది. గత నెలలో న్యూజిలాండ్ చేతిలో 2-1 తేడాతో స్వదేశంలో టెస్టు సిరీస్ ఓడిపోయింది.

# చిరస్మరణీయ విజయం

- లార్డ్స్ టెస్టులో టీమిండియా చారిత్రాత్మక గెలుపు
- ఇంగ్లాండ్‌ను చిత్తుగా ఓడించిన భారత్
- రెండో ఇన్నింగ్స్‌లోనూ భారత బ్యాటర్ల జోరు




టీమ్ఇండియా మహిళల క్రికెట్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఏకైక టెస్టులో హర్మన్?సేన 270 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. క్రికెట్?కు పుట్టినిల్లుగా భావించే లార్డ్స్ మైదానంలో టెస్టు మ్యాచ్?లో విజయం సాధించడం భారత మహిళ క్రికెట్?లో ఇది చరిత్రాత్మకం. రెండో ఇన్నింగ్స్?లో 457 పరుగుల భారీ టార్గెట్? ఛేదనలో ఇంగ్లాండ్ 186 పరుగులకు కుప్పకూలింది. భారత బౌలర్లలో స్నేహ్ రాణా 4, సయాలి, క్రాంతి గౌడ్, దీప్తి శర్మ తలో 2 వికెట్లు పడగొట్టారు. ఇంగ్లాండ్ భారీ ఛేదనలో ఓవర్?నైట్ స్కోర్ 130-6తో నాలుగో రోజు ఆట ప్రారంభమైంది. అయితే మునుపటి రోజు జోరును కొనసాగించిన టీమ్ఇండియా అమ్మాయిలు అదే జోష్?లో టపటపా వికెట్లు పడగొట్టారు. దీంతో ఇంగ్లాండ్ ఓవర్?నైట్? స్కోరుకు 56 పరుగులో జోడించి చివరి నాలుగు వికెట్లు కోల్పోయింది. క్రీజులో కుదురుకొని హాఫ్ సెంచరీ సాధించిన అమీ జోన్స్ (54)ను స్నేహ్ రాణా ఔట్ చేసి మళ్లీ వికెట్ల వేట మొదలు పెట్టింది. ఆ తర్వాత 33 బంతులు ఎదుర్కొని ఒకే ఒక్క పరుగు చేసిన ఇస్సీ వాంగ్?ను దీప్తి శర్మ క్లీన్ బౌల్డ్ చేసింది. ఆ తర్వాత కాసేపటికే లారెన్? (0)ను కూడా దీప్తినే వెనక్కి పంపింది. అయితే చివర్లో ఎకిల్?స్టోన్ (50) కాసేపు నిలదొక్కుకోవడంతో భారత్ విజయం కాస్త ఆలస్యం అయ్యింది. చివరికి ఆమెను స్నేహ్ రాణా ఔట్ చేసి భారత్?కు చరిత్రాత్మక విజయాన్ని అందించింది.

తొలి ఇన్నింగ్స్‌లో లభించిన భారీ లీడ్‌తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్, ఇంగ్లాండ్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ స్కోరు బోర్డును పరిగెత్తించింది. మూడో రోజు ఆటలో ఇంగ్లాండ్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 29 ఓవర్లు ముగిసే సరికి 100/5తో నిలిచింది. ఇంగ్లాండ్ విజయానికి ఇంకా 357 పరుగులు అవసరం కాగా.. భారత్ మరో ఐదు






వికెట్లు సాధిస్తే చరిత్రాత్మక విజయం సాధిస్తుంది. ఓవర్ నైట్ స్కోరు 154/1తో మూడో రోజు ఆట ప్రారంభించిన భారత్ కాసేపటికే వికెట్ కోల్పోయింది. జట్టు స్కోరు 161 వద్ద స్మృతి మంధాన 70 రన్స్ చేసి ఔట్ అయింది. అయితే యస్తికా భాటియా మాత్రం అదరగొట్టింది. లార్డ్స్‌లో శతక్కొట్టి.. టెస్ట్ క్రికెట్‌లో ఇక్కడ సెంచరీ చేసిన తొలి మహిళా క్రికెటర్‌గా నిలిచింది. 113 పరుగులు చేసిన అనంతరం ఆమె పెవిలియన్ చేరింది. ఆమె ఔట్ అయిన తర్వాత టీమిండియా వరుసగా వికెట్లు కోల్పోయింది. చివర్లో రిచా ఘోష్ 50 రన్స్ నాటౌట్‌తో భారత్ భారీ స్కోరు చేసింది. 341/7 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. ఇంగ్లాండ్ ముందు 457 పరుగుల భారీ లక్ష్యాన్ని నిలిపింది.

ఈ మ్యాచ్?లో టాస్ ఓడిపోయినప్పటికీ భారత్ తొలి రోజు నుంచే పూర్తిగా ఆధిపత్యం చలాయించింది. ఏ దశలోనూ ఇంగ్లాండ్ విజయం దిశగా సాగలేదు. తొలి ఇన్నింగ్స్?లో ఓపెనర్ స్మృతి మంధాన (83 పరుగులు), కెప్టెన్ హర్మన్?ప్రీత్ కౌర్ (58 పరుగులు), దీప్తి శర్మ (57 పరుగులు) ముగ్గురూ హాఫ్ సెంచరీలతో రాణించడంతో భారత్ పోరాడగలిగే 285 పరుగులు చేయగలిగింది. ఆ తర్వాత తొలి బౌలింగ్?లోనూ అదే సత్తా చాటుతూ ప్రత్యర్థిని 170 రన్స్?కే ఆలౌట్ చేసింది. టీమ్ఇండియా ప్లేయర్లు క్రాంతి గౌడ్, యస్తికా భాటియా తమతమ కెరీర్?లో అరుదైన ఘనత సాధించారు. రెండో రోజు ఆటలో తొలి ఇన్నింగ్స్?లో 5 వికెట్లతో సత్తా చాటి ఇంగ్లాండ్? పతనాన్ని శాసించిన క్రాంతి గౌడ్? తన పేరును లార్డ్స్? ఆనర్స్ బోర్డులో లిఖించుకుంది. దీంతో ఈ గౌరవం అందుకున్న తొలి మహిళా క్రికెటర్?గా రికార్డు సాధించింది. అంతకుముందు ఏ మహిళా ప్లేయర్?కు కూడా ఈ గౌరవం దక్కలేదు. ఆ తర్వాత మూడో రోజు భారత్ రెండో ఇన్నింగ్స్?లో వికెట్ కీపర్ బ్యాటర్ యస్తికా భాటియా శతకం బాదేసింది. వన్ డౌన్?లో బ్యాటింగ్?కు వచ్చిన భాటియా 158 బంతులు ఎదుర్కొని 113 పరుగులు చేసింది. ఇందులో 14 ఫోర్లు ఉన్నాయి. దీంతో లార్డ్స్ మైదానంలో టెస్ట్ సెంచరీ సాధించిన తొలి మహిళా క్రికెటర్‌గా యస్తికా భాటియా చరిత్ర సృష్టించింది. ఫలితంగా ఆమె పేరు కూడా అక్కడి ప్రఖ్యాత 'ఆనర్స్ బోర్డు'పై కెక్కింది. ఇది భారత క్రికెట్? చరిత్రలో సరికొత్త అధ్యాయంగా చెప్పవచ్చు. అయితే భారత క్రికెట్ దిగ్గజాలు సచిన్ తెందుల్కర్, విరాట్ కోహ్లీలాంటి బ్యాటర్లకు సైతం లార్డ్స్?లో సెంచరీ సాధించడం సాధ్యం కాలేదు. అలాంటిది 26ఏళ్ల యస్తిక ఈ ఘనత అందుకుంది. ఇక లార్డ్స్?లో శతకం బాదిన భారత 11వ క్రికెటర్?గానూ నిలిచింది. వినూ మన్కడ్, దిలీప్ వెంగ్‌సర్కార్, గుండప్ప విశ్వనాథ్, రవిశాస్త్రి, మహ్మద్ అజారుద్దీన్, సౌరభ్ గంగూలీ, అజిత్ అగార్కర్, రాహుల్ ద్రవిడ్, కేఎల్ రాహుల్ అజింక్యా రహానే లార్డ్స్‌లో టెస్టు సెంచరీలు చేశారు.

**సంక్షిప్త స్కోర్లు:**


భారత్:
తొలి ఇన్నింగ్స్ - 285/10
రెండో ఇన్నింగ్స్ - 347/7 (డిక్లేర్డ్)

**ఇంగ్లాండ్:**
తొలి ఇన్నింగ్స్ - 170/ 10
రెండో ఇన్నింగ్స్ - 186 / 10
..........

# తదుపరి ప్రాజెక్టులపై నాగచైతన్యం దృష్టి




## సోషల్ మీడియా ప్రచారాలను తిప్పికొట్టిన టీమ్



అక్కినేని నాగచైతన్య తదుపరి ప్రాజెక్టులపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు వైరల్ అవుతున్నాయి. అధికారిక ప్రకటన ఏదీ లేకపోయినా, ఆయన కొత్త సినిమాల లైనప్ గురించి ఎంటర్‌టైన్‌మెంట్ పేజీలు, సినీ వర్గాలకు చెందిన సోషల్ మీడియా ఖాతాల్లో వరుస పోస్టులు దర్శనమివ్వ డంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా ఇద్దరు కొత్త దర్శకులతో చైతన్య సినిమాలు చేయబోతున్నారనే ప్రచారం హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం 'వృషకర్మ' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న నాగచైతన్య, ఆ తర్వాత పూర్తిస్థాయి హారర్ థ్రిల్లర్‌లో నటించనున్నట్లు ప్రచారం జరిగింది. మసూద చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సాయి కిరణ్ చెప్పిన కథను చైతన్య ఇప్పటికే విన్నారని, ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ బ్యానర్‌పై ఈ సినిమా రూపొందే అవకాశం ఉందని వార్తలు చక్కర్లు కొట్టాయి. కథ నచ్చడంతో కేవలం తుది నిర్ణయం మాత్రమే మిగిలి ఉందని కూడా సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. అంతేకాకుండా బెదురులంక దర్శకుడు క్లాక్స్ దర్శకత్వంలోనూ నాగచైతన్య ఓ కొత్త కాన్సెప్ట్ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనే వార్తలు కూడా వైరల్ అయ్యాయి. 'వృషకర్మ' షూటింగ్ పూర్తయ్యాక ఈ ఏడాది చివర్లో ఆ సినిమా సెట్స్‌పైకి వెళ్లే అవకాశముందని పలు కథనాలు పేర్కొన్నాయి. వరుసగా ఇద్దరు కొత్త తరహా దర్శకుల పేర్లు వినిపించడంతో అభిమానులు ఈ ప్రాజెక్టులపై ఆసక్తి చూపడం ప్రారంభించారు. అయితే సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ ప్రచారానికి నాగచైతన్య టీమ్ స్పష్టత ఇచ్చింది. మసూద దర్శకుడు సాయి కిరణ్‌తో సినిమా ఖరారైందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని వెల్లడించింది. ఇప్పటివరకు ఇద్దరి మధ్య స్క్రిప్ట్ చర్చలు గానీ, అధికారిక సమావేశాలు గానీ జరగలేదని స్పష్టం చేసినట్లు సమాచారం. అలాగే క్లాక్స్‌తో సినిమా విషయంలో కూడా ఇప్పటివరకు ఎలాంటి అధికారిక నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. కొత్త దర్శకుల నుంచి కథలు వింటున్న మాట నిజమే అయినప్పటికీ, ఏ ప్రాజెక్ట్‌కూ ఇంకా తుది ఆమోదం ఇవ్వలేదని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.

# జపాన్‌లో తేలిపోయిన దురంధర్




బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ధురంధర్' ప్రపంచవ్యాప్తంగా మంచి విజయాన్ని అందుకున్నప్పటికీ, జపాన్ బాక్సాఫీస్ వద్ద మాత్రం ఆశించిన ఆరంభాన్ని నమోదు చేయలేక పోయింది. ఈ ఫ్రాంచైజీకి ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా భారీ ఆదరణ లభించగా, రెండు భాగాలు కలిపి రూ.3,100 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి రికార్డులు సృష్టించాయి. అయితే జపాన్ మార్కెట్‌లో మాత్రం ఈ సినిమా ప్రారంభ కలెక్షన్లు నిరాశ కలిగించాయి. జూలై 10న జపాన్‌లో సుమారు 80 స్క్రీన్‌లలో గ్రాండ్‌గా విడుదలైన 'ధురంధర్'కు విడుదలకు ముందు భారీ స్థాయిలో ప్రచారం నిర్వహించారు. రణవీర్ సింగ్ అభిమానులతో పాటు భారతీయ సినీ ప్రేమికులు కూడా ఈ సినిమాపై మంచి అంచనాలు పెట్టుకున్నారు. కానీ ఆ అంచనాలకు తగ్గట్టుగా ప్రేక్షకాదరణ లభించలేదు. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, విడుదలైన తొలి రోజు మధ్యాహ్నం 2 గంటల వరకు 57 థియేటర్లలో ఈ చిత్రాన్ని కేవలం 449 మంది ప్రేక్షకులు మాత్రమే వీక్షించారు. సాయంత్రం, రాత్రి షోలతో కలిపినా పరిస్థితిలో పెద్దగా మార్పు కనిపించలేదు. మొత్తం తొలి రోజు 80 స్క్రీన్‌లలో కేవలం 900 టికెట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. ఈ కలెక్షన్లతో వారాంతంలో జపాన్ బాక్సాఫీస్ టాప్-25 చిత్రాల జాబితాలో కూడా 'ధురంధర్' స్థానం సంపాదించలేకపోయిందని తెలుస్తోంది. ఆసక్తికర విషయం ఏమిటంటే, ఇటీవల జపాన్‌లో విడుదలైన 'పుష్ప 2' కూడా ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. ఆ చిత్రం తొలి రోజు 886 టికెట్లు మాత్రమే విక్రయించగా, 'ధురంధర్' 900 టికెట్లతో స్వల్పంగా మెరుగైన ఆరంభాన్ని నమోదు చేసింది. అయితే ఈ రెండు చిత్రాలు కూడా అక్కడ భారీ ఓపెనింగ్ సాధించలేకపోవడం విశేషం.





# వేంకటేశ్వర స్వామిగా రాజేంద్రప్రసాద్

రాజేంద్రప్రసాద్, శ్రీకాంత్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'మిస్టర్ మిడిల్ క్లాస్' . జి.నాగేశ్వరరావు దర్శకత్వం వహించిన ఈ సినిమా జులై 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో వేంకటేశ్వర స్వామిగా రాజేంద్రప్రసాద్ నటించగా.. భక్తుడిగా శ్రీకాంత్ కనిపించనున్నారు.

# తుంబాడ్-2 లో ఆలియా భట్



భారతీయ చలనచిత్ర రంగంలో అద్భుతమైన విజువల్స్, అద్భుతమైన కథాంశంతో కల్ట్ క్లాసిక్‌గా నిలిచిన హారర్ థ్రిల్లర్ చిత్రం 'తుంబాడ్'. ఈ సినిమా సీక్వెల్ 'తుంబాడ్ 2' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా, ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించి చిత్ర పరిశ్రమలో ఒక భారీ సంచలన అప్‌డేట్ వెలువడింది. బాలీవుడ్ స్టార్ నటి ఆలియా భట్ అధికారికంగా 'తుంబాడ్ 2' చిత్రబృందంలో చేరింది. ఈ విషయాన్ని సినిమా హీరో మరియు నిర్మాత సోహుమ్ షా సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడిస్తూ ఆలియాకు ఘన స్వాగతం పలికారు. ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది.. 'తుంబాడ్ 2' లోకి స్వాగతం ఆలియా భట్. ప్రళయం రాబోతోంది' అంటూ సోహుమ్ షా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఆలియాతో దిగిన ఫోటోలను పంచుకున్నారు. ఈ సినిమాలో భాగం కావడంపై ఆలియా భట్ సైతం హర్షం వ్యక్తం చేసింది. తాను మొదటిసారి 'తుంబాడ్' చూసినప్పటి నుంచి ఆ చిత్రం తన మనసులోనే ఉండిపోయిందని, ఇంతటి ప్రత్యేకమైన ప్రపంచంలోకి అడుగుపెట్టడం చాలా సంతోషంగా ఉందని ఆమె పేర్కొంది. సోహుమ్ షా, నవాజుద్దీన్ సిద్ధిఖీ వంటి అద్భుతమైన నటులతో కలిసి పనిచేయడానికి తాను ఎంతోగానో ఎదురుచూస్తున్నట్లు తెలిపింది. ఇక 'తుంబాడ్ 2' లో ఆలియా భట్ పాత్ర కేవలం అతిథి పాత్రగా కాకుండా కథను మలుపు తిప్పే కీలకమైన రోల్‌గా ఉండబోతోంది. దాదాపు రూ.100 కోట్ల భారీ బ్జడెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ సీక్వెల్‌కు ఆదేశ్ ప్రసాద్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 3, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.





# జననాయగన్ కోసం సిగ్మా మూవీ వాయిదా




# రావ్ బహద్దూర్ అందరూ చూడాల్సిన మూవీ

## ప్రశంసలు కురిపించిన దర్శకుడు సందీప్ వంగా

ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఇటీవలే విడుదలైన 'రావ్ బహదూర్' చిత్రంపై ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా తన రివ్యూను పంచుకున్నారు. సినిమాను గొప్పగా తీసిన చిత్ర బృందాన్ని అభినందించారు. మనం సినిమాను ఎందుకు అంతగా ప్రేమిస్తామో మరోసారి గుర్తుచేసే అరుదైన చిత్రాల్లో 'రావు బహదూర్' ఒకటి. సినిమా ప్రేమికుడికి నాదొక చిన్న విన్నపం.. మీ జీవితంలోని మూడు గంటల సమయాన్ని 'రావ్ బహదూర్'కు ఇవ్వండి. కచ్చితంగా మీకు నచ్చుతుంది. అన్ని ప్రశంసలు అందుకునేందుకు దీనికి పూర్తి అర్హత ఉంది. వెంకటేశ్ మహా తక్కువ బ్జడెట్‌లో అద్భుతంగా రూపొందించారు. ఎంతో ధైర్యం, తనపై తనకు బలమైన నమ్మకం ఉన్న వాళ్లు మాత్రమే ఇలా తెరకెక్కించగలరు. ఇక సత్యదేవ్ తన నటనతో అదరగొట్టారు. ఇందులో ఎలాంటి అనవసరమైన హడావుడి లేదు, షార్ట్‌కట్‌లు లేవు. కేవలం స్వచ్ఛమైన కథ మాత్రమే కనిపిస్తుంది' అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇలాంటి సినిమాలను కచ్చితంగా సెలబ్రేట్ చేసుకోవాలని అన్నారు.




Editor, Publisher Printer & Owner : MITIKELA URUKUNDU, PLOT NO.37, NEAR MS.9, RK VILLAS, PASUPULA ROAD, PASUPULA POST, KURNOOL, ANDHRA PRADESH - 518002.
Printed at : M K PUBLICATION AND OFFSET PRINTERS 86/297/5, MAHA LAKSHMI NAGAR, KURNOOL, ANDHRA PRADESH - 518002., Regd: RNI No.APTEL/25/A0055